# తెలుగురాష్ట్రం

దినపత్రిక

APTEL/2016/66202






అమలాపురం | సంపుటి : 10 సంచిక : 11 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | సోమవారం 03 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 11 03-03-2025 Sunday Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-


# పట్టభద్రులు పట్టంకట్టిందెవరికో..

అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణ. ఏపీలోని పెద్దల సభలో అడుగుపెట్టే పట్టభద్రులు, అయ్యవార్ల భవిష్యత్తును లెక్కకట్టే ప్రక్రియ మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీల్లో రసవత్తర పోరు ముగిసింది. ఒక వైపు టీచర్లు.. మరో వైపు గ్రాడ్యుయేట్లు బారులు తీరి.. అభ్యర్థుల జాతకాలను తెలిపే నిర్ణయాన్ని బ్యాలెట్ బాక్సుకు సమర్పించారు. ఏతావాతా నోట్ల పంపిణీ, చిన్న చిన్న గొడవలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్లో రెండు గ్రాడ్యుయేట్లు, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానంలోనూ తెలంగాణలో రెండు టీచర్లు , ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో హోరాహోరీ పోరు జరిగింది. ఇక్కడ చిత్రమేమిటంటే.. ఈ రెండు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీకి ప్రధాన ప్రత్యర్థి పార్టీలు పోటీ చేయలేదు. తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ అభ్యర్థులు పోటీలో లేరు. ఈ స్థితిలో ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది.




తెలంగాణలో బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి పడ్డాయో అంతు చిక్కటం లేదు. కాంగ్రెస్ వ్యతిరేకించే బీఆర్ఎస్ బీజేపీకి మద్దతు ఇచ్చిందా? లేదా? అనేది ఈ ఎన్నికల ఫలితాలు తేలుస్తాయి. ఇక ఏపీలో వైసీపీ తమ అభ్యర్థిని నిలబెట్టలేదు. కూటమికి ప్రత్యర్థులు వామపక్ష అభ్యర్థులకు మద్దతు ప్రకటించింది. కానీ టీచర్లు ఎప్పుడూ అధికార పార్టీకే మద్దతు ఇస్తారు? ఈ స్థితిలో ఏపీ, తెలంగాణలోని టీచర్ల స్థానాల్లో అధికార పార్టీకే విజయవకాశాలు కనిపిస్తాయి. ఇక గ్రాడ్యుయేట్స్ కూడా ఇప్పటికే అధికార పార్టీకే మద్దతు పలుకుతారు. ఈ స్థితిలో ఏపీ, తెలంగాణలోని అధికార పార్టీకే పెద్దల సభలో సీట్లు దక్కుతాయని రాజకీయ పరిశీలకుల అంచనా.

తెలంగాణ, ఏపీ రాజకీయాల్లో పెద్దల ఎన్నికల ఫలితాలు గుబులు రేపుతున్నాయి. ఇటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, అటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడులో పట్టభద్రులు ఏమి గుర్తించారు. సీఎంల పని తీరుపై ఏం ఆలోచిస్తున్నారు? హామీలు నెరవేర్చక పోతే కాంగ్రెస్కు ఓటు వేయొద్దని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పట్టభద్రులకు సూచించగా.. సూపర్ సిక్సుల అమలులో ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. ఈ రెండు చోట్ల అధికార పార్టీ పనితీరుపై పట్టభద్రుల్లో ఎలాంటి స్థితి నెలకొందో.. ఈ ఫలితాలు నిర్ణయిస్తాయి. జనం ఏం ఆలోచిస్తున్నారో.. ఈ ఫలితాలు మర్మగర్భంగా చెబుతాయి. అధికార పార్టీ


- తరువాయి 2లో..


## ఏపీ పిల్లల కోసం మోడల్ స్కూల్స్..

### మంత్రి నారా లోకేశ్



దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను



### నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు

# ఓ సూచన చేశారు..

- దాని ప్రకారమే నడుచుకుంటున్నా: రామ్మోహన్ నాయుడు
- హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్
- రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి
- వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ
- ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ



అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పనిచేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు. ఏపీ విమానయాన రంగం అభివృద్ధికి ఎంత కృషి చేస్తావో, తెలంగాణ విమానయాన రంగం అభివృద్ధి కోసం కూడా అంతే పాటుపడాలి అని చెప్పారు అని వివరించారు. కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న కిషన్ రెడ్డి కూడా తనకు మార్గదర్శిగా నిలిచారని, పెద్దల అనుభవాన్ని


- తరువాయి 2లో..


### తిరుపతి శ్రీవారి ఆలయంలో 17వ తేదీ వరకు

## దర్శనాలు నిలిపివేత

అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం (ఫిబ్రవరి 28, 2025) భారీ భక్తుల రద్దీ నెలకొంది. ఈ రోజు, 52,731 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారి మొక్కులు చెల్లించుకునేందుకు 17,664 మంది తలనీలాలు సమర్పించారు. ఈ ఒక్క రోజు హుండీ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి 3.24 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

**తిరుమలలో భక్తుల రద్దీ**

తిరుమలలో శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ నెలకొన్నప్పటి నుంచి ఆలయం గుమ్మం పక్కన భక్తులు నిలిచే స్థలాలు తక్కువ కావడం, సమయ నిర్వహణ మరింత జాగ్రత్తగా ఉండడం అంగీకరించడానికి పోలీసులు, ఆలయ అధికారులు వివిధ చర్యలు చేపట్టారు. శుక్రవారం ఈ సంఖ్య మరింత పెరిగింది, దీనితో భక్తుల సంఖ్య 50,000 దాటింది.

స్వామివారి హుండీ ద్వారా ఆదాయం అనేకంగా పెరుగుతోంది. శుక్రవారం 3.24 కోట్ల రూపాయలు వచ్చినట్లు తిరుమల ఆలయ అధికారులు తెలిపారు. ఇది ఆలయ ఆర్థిక వ్యవస్థను బలపరిచే అంశం కావడంతో, హుండీ ద్వారా వచ్చిన మొత్తం ప్రతి రోజు మరింత పెరుగుతుండటంతో శ్రీవారి ఆలయ అభివృద్ధి కోసం వినియోగించబడుతుంది.

**బాలాలయ సంప్రోక్షణ ప్రారంభం**

తిరుమలలో శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రారంభమైన బాలాలయ సంప్రోక్షణ కార్యక్రమాలు ఆదివారం (మార్చి 1, 2025) ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం భాగంగా తిరుమల ఆలయం, శ్రీ లక్ష్మి నారాయణస్వామి వారి ఆలయం, శ్రీ గోదా అమ్మవారి ఆలయాలు


- తరువాయి 2లో..


### పవన్ కల్యాణ్ పై తీవ్రంగా

## తప్పుబట్టిన లక్ష్మీపార్వతి



అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్టు విషయమై ఇటీవల రాయచోటి పోలీసులు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ పై విమర్శలు చేయడమూ, సినీ పరిశ్రమలో వర్గ భేదాలు సృష్టించడం వంటి వివిధ ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఏపీలో పోసానిపై దాదాపు 11 కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో వైసీపీ మహిళా నేత లక్ష్మీపార్వతి ఆయన అరెస్టుపై స్పందించారు. తన సమాధానంలో లక్ష్మీపార్వతి, పోసాని పట్ల అవార్డుల విషయంలో చేసిన వ్యాఖ్యలు తప్పు కాదు అన్నారు. "పోసాని అవార్డు తీసుకోనని


- తరువాయి 2లో..


## ఇది ఒక విపత్తు...


**అందరం సానుభూతి ప్రకటించాల్సిన సమయం: సీఎం రేవంత్ రెడ్డి**

**ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం... 8 మంది గల్లంతు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

**నేడు టన్నెల్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి**

అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది ఒక విపత్తు... అందరం కలిసి సానుభూతి ప్రకటించాల్సిన సమయం అని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో చిక్కుకుపోయిన 8 మంది కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులను హెలికాప్టర్ లో హుటాహుటీన అక్కడికి పంపానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి నిమిషం సమీక్షిస్తూనే ఉన్నానని, ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని తెలిపారు. సహాయక చర్యల్లో 11 కేంద్ర, రాష్ట్ర సంస్థలు పాలుపంచుకుంటున్నాయని వివరించారు. కాగా, గతంలో దేవాదుల వద్ద ప్రమాదం జరిగితే తొమ్మిదేళ్లయినా ఆ ఐదుగురి


- తరువాయి 2లో..




### రాష్ట్ర రైతులకు మార్చి 31లోపు

## 'రైతు భరోసా'

### డిప్యూటీ సీఎం భట్టి

అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలోని అన్ని జిల్లాల రైతులకు మార్చి 31లోపు 'రైతు భరోసా' పథకం కింద ఆర్థిక సహాయం అందజేస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. వనపర్తిలో నిర్వహించిన సభలో మాట్లాడిన ఆయన, గత ప్రభుత్వంతో పోలిస్తే రైతులకు తాము


- తరువాయి 2లో..

# సంపాదకీయం

## జాతీయ అన్‌ప్లగ్గింగ్ దినోత్సవం’

సాంకేతికత, డిజిటల్ పరికరాలు అనివార్యమైన యుగంలో మనమున్నాం. స్క్రీన్‌లు మనిషి జీవితంపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. చిన్నారికి ఆకాశంలో చందమామను చూపించి గోరుముద్దలు తినిపించే తల్లులు స్మార్ట్‌ఫోన్‌లో కార్టూన్‌లు చూపిస్తున్నారు. మన చుట్టూ వున్న వాస్తవిక ప్రపంచం కంటే స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, వైఫై యాక్సెస్, ఇంటర్నెట్‌తో 247 వర్చువల్ ప్రపంచంతో కనెక్ట్ అయ్యే వుంటున్నాం. నెలల చిన్నారి నుంచి పండు ముదుసలి వరకూ స్మార్ట్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్న పరిస్థితి. కుటుంబంలోని నలుగురూ నాలుగు స్క్రీన్‌లలో వారికి నచ్చిన ప్రపంచంలో విహరిస్తున్నారు తప్ప పక్కనే వున్న వారిని పట్టించుకునే స్థితిలేదు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఫేస్‌బుక్‌లో రీల్స్, యూట్యూబ్‌లో షార్ట్స్, వాట్సప్‌లో చాటింగ్, మెసెంజర్‌లో మీటింగ్ సర్వసాధారణంగా మారింది. స్టేటస్‌లు, లైక్‌లు, షేర్‌లు, మెసేజ్‌లతో గంటలకొద్దీ కాలం ఆవిరైపోతోంది. మనం నష్టపోతున్న కాలాన్ని ప్రకటనల రూపంలో కార్పొరేట్ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. గతించిన కాలం తిరిగిరాదు. కరిగిపోతే గాని కాలం విలువ తెలియదు. ‘మీరు చేయగలనని నమ్మినా, చేయలేనని నమ్మినా- మీ నమ్మకం నిజమౌతుంది’ అంటారు హెన్రీఫోర్డ్. ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవడానికి, మనల్ని మనం రీబూట్ చేసుకోవడానికి ‘జాతీయ అన్‌ప్లగ్గింగ్ దినోత్సవం’ ఒక మార్గం.

‘మీరు ప్రపంచంలో మార్పును చూడాలనుకుంటే, ముందుగా మీరు మారండి’ అంటారు గాంధీజీ. ప్రకృతిలోని సౌందర్యాన్ని, సమాజంలోని బంధాలను ఆస్వాదించాలంటే, మానవ జీవితంలోని ప్రతి క్షణాన్నీ నిర్వచించే వర్చువల్ ప్రపంచం నుంచి డిస్‌కనెక్ట్ కావాలి. ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లను పవర్ ఆఫ్ చేసి, స్మార్ట్‌ఫోన్‌ను ఇంట్లోనే వదిలేసి%ా% ప్రకృతిని అనుభవించండి. జనాలతో మమేకం కండి. ఏ పార్కులోనో కాసేపు గడపండి. ఎగిరే పక్షులను, చెట్లపైకి ఎక్కే ఉడుతలను, ప్రవహించే నీటి సవ్వడిలోని సంగీతాన్ని ఆస్వాదించండి. సూర్యోదయంలోని లేలేత కిరణాల వేడిని, సూర్యాస్తమయంలోని అద్భుత సౌందర్యాన్ని అనుభవించండి. పిల్లలతో కాసేపు ఆడుకోండి. స్నేహితులతో కలిసి కప్పు కాఫీ తాగండి. కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి. వాటిని కూడా పుస్తకంలోని బొమ్మలాగో, యూట్యూబ్ వీడియోలాగో చూడకండి. మీ డిజిటల్ పరికరాలు అన్‌ప్లగ్గింగ్ వల్ల కొన్ని మెయిల్స్, వాట్సప్ స్టేటస్‌లు చూడలేకపోవచ్చు. ఆన్‌లైన్ మిత్రుల సందేశాలకు జవాబు ఇవ్వలేకపోవచ్చు. కానీ, వాస్తవిక ప్రపంచంలో అసలైన స్నేహితులతో మనస్ఫూర్తిగా గడపగలుగుతారు. కుటుంబ బంధాలను కొత్తగా చూడగలిగే సమయం దొరుకుతుంది. ఒక్కరోజైనా వర్చువల్ ప్రపంచం నుంచి బయటపడి%ా% ఒరిజినల్ ప్రపంచంలో బతకమని, బతికి చూడమని చెప్పడానికే ప్రతి ఏడాది మార్చి 7న ‘అన్‌ప్లగ్గింగ్ డే’ జరుపుకుంటున్నారు. 24గంటల తర్వాత దైనందిన జీవితంలో అన్‌ప్లగ్ చేసిన క్షణాలను ఏకీకృతం చేయడానికి మనల్ని ప్రేరేపిస్తుంది.

ఇదంతా సాంకేతికతను, డిజిటల్ పరికరాలను వదిలేయాలని కాదు. వాటిని అవసరం మేరకు పరిమితంగా ఉపయోగించుకోవాలి. డిజిటల్ అలవాట్లు పిల్లల అభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. నిద్రలేమికి కారణమౌతాయి. కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలను క్షీణింపజేస్తాయని పలు అధ్యయనాలు చెప్తున్నాయి. ‘మీరు మీ భవిష్యత్‌ను మార్చలేరు. కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు. కాబట్టి, మీ అలవాట్లే%ా% మీ భవిష్యత్‌ను మారుస్తాయి’ అంటారు అబ్దుల్ కలామ్. జీవితంలోని స్తబ్దతను మాయం చేసి, మన ప్రియమైనవారితో, మన చుట్టూ వున్న ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవడానికి ఈ రోజు ఉపయోగపడుతుంది. చాలామంది జీవితంలో అత్యుత్తమ క్షణాలు తరచుగా ఆఫ్‌లైన్‌లో వున్నప్పుడు అనుభవించినవే అయివుంటాయి. కనుక ఈ రోజు శాశ్వత మార్పునకు ఉత్ప్రేరకం కావాలి. ‘నువ్వు సూర్యుడిలా ప్రకాశించాలనుకుంటే%ా% ముందు సూర్యుడిలా మండటానికి సిద్ధపడాలి’ అంటారో శాస్త్రవేత్త. మన సమయాన్ని, మన దృష్టిని, చివరికి మన జీవితాలను తిరిగి పొందాలి. ప్రకృతితో తిరిగి అనుసంధానం కావడానికి, సహజమైన జీవితాన్ని జీవించడానికి అన్‌ప్లగ్ చేద్దాం. జీవితాన్ని రీబూట్ చేసుకుందాం..!!

## ప్రారంభమైన రంజాన్ మాసం.. ముస్లింలకు నేతల శుభాకాంక్షలు



అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈ రోజు నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు, విశిష్ట వ్యక్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ఆరంభించుకుంటుండగా, భారతదేశంలోని రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు తమ ప్రత్యేక సందేశాలను అందజేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఇతర ప్రముఖులు ‘ఎక్స్’ (మాజీగా ట్విట్టర్) వేదికగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**చంద్రబాబు నాయుడు:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రంజాన్ ప్రారంభం సందర్భంగా ట్వీట్ చేశారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో చేసే ప్రార్థనలు ఫలించాలని, అల్లా దయతో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు. అంటూ ఆయన తెలిపారు.

**వైఎస్ జగన్ మోహన్ రెడ్డి:**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపవాస దీక్షలు చేస్తున్న అందరికీ అల్లా దీవెనలు మెండుగా ఉండాలని, రంజాన్ మాసం శాంతి, ఐక్యత, దైవభక్తిని పెంపొందించేలా ఉండాలని కోరుకుంటున్నాను. అని ట్వీట్ చేశారు.

**నారా లోకేశ్:**

రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రంజాన్ చాంద్ ముబారక్ అంటూ నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. “నెలవంక కనిపించడంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.” అని అన్నారు.

**రంజాన్ యొక్క ప్రాముఖ్యత**

రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనది. ఇది ఇస్లాంలో ఐదు ప్రధాన స్థంబాలలో ఒకటైన ఉపవాస దీక్ష (రోజా) చేయాల్సిన నెల. ముస్లిం సోదరులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు, ఇతర అనేక విషయాలను త్యజించి ఉపవాస దీక్ష చేపడతారు. ఇది కేవలం భౌతిక త్యాగమే కాకుండా, ఆధ్యాత్మిక స్వచ్ఛత, మనోనిబ్బరత, దైవభక్తి, శాంతి, సహనం అనే విలువలను బలోపేతం చేస్తుంది. ఈ పవిత్ర మాసంలో ఖురాన్ పఠనం, తరావీ నమాజ్, దానం (జకాత్), సామాజిక సేవా కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిస్తారు. రంజాన్ ముగిసిన అనంతరం ఈద్-ఉల్-ఫితర్ పండుగను వైభవంగా జరుపుకుంటారు.



రంజాన్ మాసం అనేది శాంతి, ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం ప్రేరేపించే కాలం అని నాయకులు తెలిపారు. మతసామరస్యం, ప్రేమ, పరస్పర సహకారం వంటి విలువలను ఈ మాసం గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర మాసాన్ని సంప్రదాయబద్ధంగా పాటించాలని, సమాజంలో శాంతి నెలకొనేలా ప్రార్థనలు చేయాలని కోరారు. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు రాజకీయ, మత, సామాజిక నేతలందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానాలు, మతపరమైన ఆచారాలు నిర్వహిస్తూ ఈ పవిత్ర మాసాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శాంతి, ఐక్యత, ఆరోగ్యం, ధనం, మంచి జరగాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.

## పట్టంకట్టిందెవరికో..

గెలిచినా.. అందులో వచ్చిన ఓటు శాతం అసలు నిజాన్ని వెల్లడి చేస్తుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

కృష్ణా గోదారి జిల్లాల్లో .. ఉత్కంఠప్రధాన ఎన్నికల అధికారి సమాచారం ప్రకారం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి పట్టభద్రుల నియోజకవర్గాల్లో 63.28 శాతం, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 65.58 శాతం, శ్రీకాకుళం %-%విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 91.82 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మూడు ఎమ్మెల్సీ స్థానాలకు 70 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కానీ పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు, ఎన్డీఏ మద్దతుతో ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ, యూటీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి మధ్య పోరు నెలకొంది. ఈ త్రిముఖ పోటీలో గెలుపు ఎవరిదో.. సస్పెన్స్ నెలకొంది. కృష్ణాగుంటూరు పట్టభద్రుల నియోజకవర్గంలో ఎన్డీయే అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు మధ్యే పోటీ కనిపిస్తోంది. ఈ స్థానంలో 25 మంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ఇద్దరి మధ్యేగట్టి పోటీ తప్పలేదు. ఈ నియోజకవర్గంలో వైసీపీ కేడర్ లక్ష్మణరావుకే తమ మద్దతు ప్రకటించారు. ఇక గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలోనూ ఎన్నికల రసవత్తరంగా జరిగింది. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానంలో మొత్తం 35 మంది బరిలో ఉన్నారు. వీరిలో టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎంపీ హర్షకుమార్ తనయుడు జీవీ సుందర్ పోటీపడ్డారు.

**తెలంగాణలో గ్రాడ్యుయేట్లపైనే అందరి దృష్టి**

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. ఈ మూడు స్థానాల్లోనూ పోటీ చేసిన బీజేపీ తన బలాన్ని ప్రదర్శించబోతోంది. ఇక రాష్ట్రంలో ఒక స్థానంలోనే పోటీచేసిన అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక్కడ ఓడిపోతే ఎన్నికలకు రిఫరెండంగా భావించాలని బీజేపీ సవాల్ విసిరింది. ఈ స్థితిలో ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డి పాలనను పట్టభద్రులు వ్యతిరేకించారా? మరో చాన్స్ ఇచ్చారో తేలాల్సి ఉంది. ఇక రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో అధికార పార్టీకే టీచర్లు మద్దతు పలుకుతారని ఒక అంచనా. ఈ సందర్భంగా కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ సహా ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. మూడో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకుల అంచనా. 56 మంది అభ్యర్థులు ఉన్నా.. నాలుగు, మూడు స్థానాల్లో నిలిచే అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియతోనే విజేత తేలే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీచేశారు. ఈ ఇద్దరి విజయంపై ధీమాగా ఉన్నారు. పార్టీ కేడర్‌తో పాటు ఆర్థికంగా బలవంతులు కావడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తున్నాయి. బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటికీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనేది ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో , వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ల స్థానాల్లో రాజకీయ పార్టీలు పోటీ చేయలేదు. దీంతో పట్టభద్రుల స్థానంపైనే ఉత్కంఠ నెలకొంది.

## ఏపీ పిల్లల కోసం మోడల్ స్కూల్స్..

ఆదేశించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో నిన్న ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

**కొత్త దిశలో మార్పులు**

ఈ “ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్” గురించి నారా లోకేశ్ మాట్లాడుతూ, విద్యలో మంచి ప్రమాణాలు అందించడం ద్వారా పిల్లలకు ఉత్తమమైన విద్యను అందించాలని అన్నారు. మోడల్ స్కూల్స్ వ్యవస్థ ద్వారా విద్యా రంగంలో దుష్టచర్యలను అరికట్టాలని చెప్పారు.

**ప్రతి నియోజకవర్గంలో మోడల్ స్కూల్స్**

ఏపీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం, విద్యా పరంగా పెద్ద మార్పును సూచిస్తోంది. ఈ స్కూల్స్ లో ఆధునిక విద్యా సదుపాయాలు, నూతన ఉపకరణాలు, మరియు ప్రపంచ స్థాయి అధ్యాపకులు ఉంటారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, మంత్రి నారా లోకేశ్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యా పనులను సమర్థవంతంగా నిర్వహించడం కోసం గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

**అమరావతిలో ఉన్నత విద్యా కార్యక్రమాలు వేగవంతం చేయడం**

ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీవో 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీన శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పీజీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**సమీక్షా సమావేశంలో పాల్గొన్న కీలక వ్యక్తులు**

ఈ సమీక్షా సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, కేపీఎంజీ ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు. ఏపీ విద్యా రంగంలో నారా లోకేశ్ తీసుకున్న నిర్ణయాలు, ప్రజల మధ్య పెద్ద ఉత్సాహం సృష్టిస్తున్నాయి. విద్యలో మార్పులు, నాణ్యత పెరిగిన తరగతులు, పిల్లలకు మానసిక, శారీరక అభివృద్ధి అందించే విధంగా ఇవి అమలు చేయబడతాయి.

## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓసూచన చేశారు..

ఆసరాగా చేసుకుని తాను ముందుకు పోతున్నానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజాగా, వరంగల్ ఎయిర్ పోర్టుకు తన హయాంలోనే క్లియరెన్స్ రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు గతంలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ఉండేదని అన్నారు. 1981 వరకు వరంగల్ ఎయిర్ పోర్టులో ఏదో ఒక కార్యకలాపం జరుగుతూనే ఉండేదని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశ విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని అన్నారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, ఇవాళ వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు క్లియరెన్స్ శుభవార్తను మీతో పంచుకోవడం సంతోషదాయకమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో ఎయిర్ పోర్టు విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు.

## పవన్ కల్యాణ్ పై తీవ్రంగా తప్పుబట్టిన లక్ష్మీపార్వతి

చెప్పడంలో ఎలాంటి తప్పు ఉంది” అని ప్రశ్నించారు.అవార్డులు కొన్ని వర్గాలకు మాత్రమే ఇస్తున్నారని ఆయన చెప్పినట్టు ఇది అన్యాయంగా భావించినట్లు ఆమె పేర్కొన్నారు.అలాగే ఆమె గతంలో భారతరత్న, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులను తిరస్కరించిన ప్రముఖ గాయకులు కళాకారుల గురించి కూడా గుర్తు చేశారు.”పోసానీ కూడా తనకు వచ్చిన అవార్డును తిరస్కరించడంలో తప్పు ఏమిటి” అని ఆమె అన్నారు. పోసానీ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో, ఆయన గొంతు పోయింది అవార్డు న్యాయబద్ధంగా రాలేదని, ఒకే వర్గం పై ఆధారపడినట్లు ఆయన విమర్శించారు. “ఆయన ఎప్పుడో ఇది చెప్పినప్పుడు ఆయనపై కేసులు పెడుతున్నారా?” అని ప్రశ్నించారు.అలాగే పోసాని ఆరోగ్య పరిస్థితిని కూడా ఆమె ప్రస్తావించారు. “పోసానీ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో, ఆయన గొంతు పోయింది. డాక్టర్లు ఆయనకు చాలా ఆపరేషన్లు చేసారు. ఇలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వ్యక్తిని వేధించడం సరైనది కాదు” అని లక్ష్మీపార్వతి అన్నారు.అదేవిధంగా ఆమె మనోభావాలపై కూడా ప్రశ్నించారు.”మీరు ఎన్నో అకృత్యాలు చేసినప్పటికీ ఇప్పుడు పోసానిపై కేసు పెడతారు.

**పవన్ కల్యాణ్ పై కూడా ఆమె వ్యాఖ్యలు చేశారు**

మరెంత అన్యాయాలు జరిగాయో మీరే సాక్షి.మీరు ఎక్కడో అడ్డుకుంటారు కానీ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారు!” అని ఆమె వ్యాఖ్యానించారు.పవన్ కల్యాణ్ పై కూడా ఆమె వ్యాఖ్యలు చేశారు.”పవన్ గారు మీరు మిమ్మల్ని అడగగలుగుతారా? పోసాని భార్యపై మీరు చేసిన విమర్శల గురించి ఆమె ఇంట్లోంచి బయటకు రాలేదు.ఆమెపై మీరు ఎందుకు నిందలు వేసారు?” అని ఆమె ప్రశ్నించారు.”మీరు రాజకీయాల్లో కక్షపూరితంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతమందు దెబ్బతింటుందో ఆలోచించండి” అని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు.”మీరు రాష్ట్రంలో గద్దెదించిన నాయకుల వంశీ పోసాని వంటి వ్యక్తుల మీద కేసులు పెడుతున్నప్పటికీ, ఏపీ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు” అని ఆమె ఫిర్యాదు చేశారు.ఈ వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చకు దారి తీస్తున్నాయి. 65 ఏళ్ల పోసానిపై తీసుకున్న ఈ చర్యలపై రాజకీయాల నుంచి సాధారణ ప్రజలు వరకూ అనేక అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఇది ఒక విపత్తు...

మృతదేహాలు లభ్యం కాలేదని రేవంత్ రెడ్డి వివరించారు. “ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం జరిగితే ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. మరి హరీశ్ రావు దుబాయ్ వెళ్లి రెండ్రోజులు ఎంజాయ్ చేయలేదా? హరీశ్ రావు ప్రయాణ వివరాలు తీయండి... దుబాయ్ వెళ్లాడో, లేదో తెలుస్తుంది” అని అన్నారు.

## రాష్ట్ర రైతులకు మార్చి 31లోపు ‘రైతు భరోసా’ డిప్యూటీ సీఎం భట్టి

రూ.2,000 అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

**రైతులకు ప్రోత్సాహం %-% భరోసా నిధుల పెంపు**

రైతుల ఆర్థిక భద్రతను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ‘రైతు భరోసా’ కింద ప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని పెంచడంతోపాటు, వ్యవసాయ రంగానికి మరిన్ని ప్రోత్సాహకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. నూతన విధానాల ద్వారా రైతులకు మెరుగైన విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని వివరించారు.

**అంబేడ్కర్ జయంతి రోజున భారీ నిధుల విడుదల**

ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రూ.6,000 కోట్ల నిధులతో స్వయం ఉపాధి పథకాలు ప్రారంభించనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సామాజిక న్యాయ పరిరక్షణే తమ ప్రభుత్వ ధ్యేయమని, అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

**అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం**

రైతుల సంక్షేమంతో పాటు సామాజిక వర్గాల అభివృద్ధిని కూడా సమానంగా చూడాలని ప్రభుత్వం నిర్ణయించుకుందన్నారు. అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com


స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో

# హీరోలుగా చూపిస్తున్నారు : వెంకయ్యనాయుడు

**హైదరాబాదులో నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ**

**హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు**

**చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని సూచన**



అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల్లో హీరో పాత్రల తీరుపై దర్శకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు సినిమాల ద్వారా ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని... ఇప్పుడు స్మగ్లర్లు, దేశ ద్రోహులు, సమాజంలో తప్పుడు విధానాలు పాటించేవాళ్లతో హీరో పాత్రలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, దీనివల్ల ఎలాంటి సందేశం వెళుతుందో దర్శకులు ఒకసారి ఆలోచించాలని అన్నారు. చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని, దీని ప్రభావం పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా రంగం బాధ్యతాయుతమైన మాధ్యమంగా ఉండాలని వెంకయ్యనాయుడు అభిలషించారు. ఇటీవల కన్నుమూసిన తెలుగు చిత్ర పరిశ్రమ తొలి తరం నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ నేడు హైదరాబాదులో ఫిలింనగర్ కల్చరల్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఎన్టీఆర్ విధేయుడ్ని...

## చంద్రబాబు వ్యతిరేకిని అనే వాదనలో నిజం లేదని వెల్లడి

**ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**ఇప్పటివరకు దక్కని మంత్రి పదవి**

**తనకేమీ అసంతృప్తి లేదన్న గోరంట్ల**



అమరావతి మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

టీడీపీలో తానే అందరికంటే సీనియర్ అని, మంత్రి పదవి దక్కనందుకు తనకేమీ బాధలేదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజకీయపరంగా చూస్తే చంద్రబాబు తనకంటే సీనియర్ కావొచ్చేమో కానీ, టీడీపీలో మాత్రం చంద్రబాబు కంటే తానే సీనియర్ అని వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రారంభమైంది 1982లో అని, అప్పటినుంచి తాను పార్టీలో ఉన్నానని వివరించారు. పదవి ఇచ్చినా, ఇవ్వకపోయినా పార్టీ కోసం నిలబడ్డానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. "మొన్నటి ఎన్నికల తర్వాత మంత్రి పదవి ఇస్తారేమోనని ఆశించాను... కానీ ఇవ్వలేదు. వివిధ సమీకరణాలో, ఇంకేమైనా సామాజిక కారణాలో... నాకనవసరం. అంతమాత్రాన అసంతృప్తి చెందాల్సిన పనిలేదు. నా పని నేను చేసుకుంటూ పోతాను. నేను మొదటి నుంచి ఎన్టీఆర్ భక్తుడ్ని. రామారావు గారి కోసం ఆఖరుదాకా ఉన్నాను... ఉంటాను కూడా. 1996లో రామారావు గారి కోసం పోరాటం చేశాను. ఆ తర్వాత చంద్రబాబు పిలుపు మేరకు మళ్లీ టీడీపీలోకి వచ్చాను. అప్పటి నుంచి పార్టీలో బీఫారాలు ఇస్తున్నారు... గెలుస్తున్నాను... అలా జరిగిపోతూ ఉంది" అంటూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వివరించారు. రామారావుకు విధేయుడ్ని, చంద్రబాబుకు వ్యతిరేకిని అనే ముద్రతో మంత్రి పదవి ఇవ్వడంలేదు అనే వాదనలో నిజం లేదు అని స్పష్టం చేశారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇప్పటివరకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తొలిసారిగా 1983లో గెలిచారు. మొత్తం 11 సార్లు పోటీ చేసిన ఆయన నాలుగు పర్యాయాలు మాత్రం ఓటమి చవిచూశారు.




## మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన సీఎం చంద్రబాబు...

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉయ్యూరులో ఓ శుభకార్యానికి హాజరయ్యారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీవైవీబీ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె స్నేహ, రాజేశ్ల నిశ్చితార్థానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి తన ఆశీస్సులు అందించారు. చంద్రబాబు రాకతో నిశ్చితార్థ వేడుకలో భారీ కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ నేతలు, ఇతర ముఖ్యులు తరలివచ్చారు.














డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

సోమవారం 03 మార్చి 2025



# నీట్ పరీక్ష నిమిత్తం పేద విద్యార్థినికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం


రాజమహేంద్రవరం మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఒక పేద విద్యార్థినికి నీట్ పరీక్ష నిమిత్తం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ రూ. 50 వేలు అందించారు. రాజమహేంద్రవరానికి చెందిన వి లక్ష్మీ గాయత్రి విజయవాడలోని శ్రీ గోసలైట్స్ జూనియర్ కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సదరు విద్యార్థిని ఈ ఏడాది నీట్ పరీక్ష రాసేందుడు సిద్ధమవుతోంది. అయితే ఆ పరీక్ష రాసేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రూ.50 వేలు సమకూర్చారు. సదరు మొత్తాన్ని ఈ రోజు ఒక కార్యక్రమం నిమిత్తం రాజమహేంద్రవరం వచ్చిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి ఆయన సదరు విద్యార్థిని తల్లికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తుల కిరణ్బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నేడు పీజీఆర్ఎస్ రద్దు

**ప్రజలు మీకోసం పోర్టల్ ద్వారా సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా అర్జీలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు**

**కలెక్టర్ పీ. ప్రశాంతి**



రాజమహేంద్రవరం మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎన్నికల ప్రవర్తనా నియమావళి మధ్య %ూ+=ా% సెషన్‌లకు సంబంధించిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరగదని, ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న జిల్లాల కోసం ఎన్నికల కమిషన్ సూచనలు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. కావున మార్చి 3 వ తేదీ సోమవారం పిజిఆర్ఎస్ నిర్వహించడం లేదని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను మీకోసం పోర్టల్ నందు మీ సమీపంలో ఉన్న గ్రామ వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా అర్జీలను నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు అమలులో ఉంటుందన్నారు.

# రావులపాలెంలో ఆరా బ్యాటరీ బైక్ దగ్ధం



రావులపాలెం మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రావులపాలెం నడి రోడ్డులో ఆదివారం ఆరా బ్యాటరీ వాహనం దగ్ధమైంది. ప్రస్తుతం పెట్రోల్ ధరలను తట్టుకోలేక వాహనదారులు బ్యాటరీ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. వేసవికాలం అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోలేక బ్యాటరీ వాహనాలు ఇటీవల కాలంలో చాలా చోట్ల దగ్ధమవుతున్న విషయం తెలిసిందే. పార్క్ చేసి ఉన్న బ్యాటరీ వాహనం ఒక్కసారిగా పొగలు చిమ్ముతూ మంటలు చెలరేగడంతో స్థానికులు కంగారుపడి పరుగులు తీశారు. పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరుకు చెందిన సత్తి పెద్దిరెడ్డి కి చెందిన బ్యాటరీ బండి. ఆరా బండి నడిరోడ్డు పై తగలబడి పోవడంతో భయా బ్రాంతులకు గురైన ద్విచక్ర వాహనదారులు.

# సర్ ఆర్థర్ కాటన్

## నర్సరీ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నాదెండ్ల మహానోహర్..



కడియం, మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కడియం మండలం కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మ్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మహెూత్సవం లో వీరవరం జిఎన్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు సత్యదేవ నర్సరీ అధినేత, మాజీ ఐఎన్ఏ ప్రధాన కార్యదర్శి పుల్లా వీర వెంకట్రావు ఆంతూరియం పూల మొక్కకి సాధనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పుల్ల వీర వెంకట రావు మంత్రివర్యులు దృష్టికి కడియం నర్సరీలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఆయన మంత్రి కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కడియపులంక నర్సరీలు దేశ విదేశాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని రానున్న రోజుల్లో కడియపులంక నర్సరీలు మరింత అభివృద్ధి చెందే విధంగా తమ రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వాలతో కలిసి అభివృద్ధి కృషి చేయడం జరుగుతుందని దీనికి రానున్న రోజుల్లోవ్యవసాయ రంగానికి ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించడంతోపాటు ఇక్కడున్న నర్సరీ రైతులకు వ్యవసాయ రైతులకు వ్యవసాయం మరింత గిట్టుబాటు, తో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఏ విధంగా ఇతర దేశాల్లో సంపాదిస్తున్నారో అదేవిధంగా మనం కూడా సంపాదించే విధంగా దానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ముందుకు వెళుతుందని, తమ ప్రభుత్వం రైతులకు ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, అలాగే నర్సిరీల్లో కూడా సోలార్ ప్లాంట్లను రానున్న రోజుల్లో మరింత మంజూరు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం తమ ప్రభుత్వం డ్రోన్ సహాయంతో వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్ ఆర్థన్ కాటన్ నర్సరీ ఫార్మ్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు రత్నం అయ్యప్ప, మాజీ అధ్యక్షులు మల్లు పోలరాజు, పళ్ళ సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు, నర్సరీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి వీవర్స్ కమ్యూనిటీ హాల్..

## పునః ప్రారంభించిన ప్రత్తిపాటి రామారావు చౌదరి..



కడియం, మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కడియం మండలం మురమండ గ్రామంలో ఏఎంజీ నగర్ ఏరియాలో గల శ్రీ లక్ష్మీ గణపతి వీవర్స్ కమ్యూనిటీ హాల్ రీమోడలింగకు ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్ మండల నిధులు మంజూరు చేసి వర్క్ కంప్లీట్ చేయించారు. కాబట్టి ఎంపీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ లక్ష్మీ గణపతి వీవర్స్ కమ్యూనిటీ హాల్ వారు ఈ గ్రాంట్ కోసం కృషిచేసిన మన ప్రత్తిపాటి రామారావు చౌదరి దంపతులకు, పోతుల కృష్ణమూర్తి గారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ గుత్తి పండు జట్ల తాతారావు బల్ల గంగరాజు బత్తుల గణేష్ అల్లాడ ప్రకాష్ రావు బత్తుల కామేశ్వరరావు సాంబశివరావు, యూనిట్ ఇంచార్జ్ దేవళ్ళ రాంబాబు, పల్లి సురేష్, పల్లి వెంకటరావు, కోటిపల్లి కిరణ్ కుమార్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, వివర్స్ సభ్యులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తరాది-దక్షిణాది ఎంపి స్థానాల పెంపులో సమతుల్యతపాటించాలి పౌరసంక్షేమ సంఘం

కాకినాడ మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

2026లో రాజ్యాంగబద్ధంగా చేపట్టే లోక్ సభ స్థానాల పునర్విభజన ప్రక్రియలో.. 4దశాబ్దాలు గా కట్టుదిట్టమైన జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఎం పి సీట్ల పెంపుదలలో ప్రత్యేక నిష్పత్తి విధానం అమలు చేయాలని ఇందుకు తగిన చట్ట సవరణలు చేపట్టాలని పౌరసంక్షేమసంఘం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాల్లో అడ్డగోలు ప్రాతిపదికగా ఎం పి సీట్ల సంఖ్య పెంచితే సమతుల్యవిధానం దెబ్బతిని దక్షిణాది హక్కులు నిధులు మరింత కోల్పోయే దుస్థితి వుంటుందన్నా రు. పన్నులరూపంలో ప్రజలు కడుతున్న ప్రతి రూపాయికి దక్షిణాదిలో కేరళకు57పైసలు తెలంగాణాకు43పైసలు కర్నాటకకు15పైసలు మహారాష్ట్రకు8పైసలు తమిళనాడుకు29పైసలు ఆంధ్రప్రదేశ్ కు49పైసలు లభిస్తుండగా ఉత్తరాదిలో వున్న జార?ండ్ కు 8రూపాయల 15పైసలు మధ్యప్రదేశ్ కు 2రూపాయల 49పైసలు బీహార్ కు 7రూపాయల6 పైసలు ఉత్తరప్రదేశ్ కు 2రూపాయల 73పైసలు అసోం కు 8రూపాయల 63 పైసలు లభిస్తున్నాయన్నారు. జనాభావిధానంలో దక్షిణాదికి అన్నివిధాల తీవ్ర నష్టం జరుగు తున్నదన్నారు. జరగబోయే పునర్విభజన ప్రక్రియలో లోటు ఏర్పడకుండా సరి చేయాల్సిన పద్ధతులు పాటించాలన్నారు. రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన విభజన వైరుధ్యం కాకూడదన్నా రు. దక్షిణాదిలో ఒక ఎం పి సీటు పెరిగితే ఉత్తరాది లో నాలుగు ఎంపీ సీట్లు పెరిగే పరిస్థితి వుందన్నారు.

# విజయవాడలో విక్రయానికి పొరుగు రాష్ట్రాల శిశువులు



**బాబు 5 లక్షలు - పాప 3 లక్షలు**

**ఏలూరులో ముగ్గురు శిశువుల విక్రయం..??**

**పసికందులను విక్రయిస్తున్న మహిళల ముఠా అరెస్ట్**

విజయవాడ మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఉత్తరాది రాష్ట్రాల శిశువులను గుట్టుచప్పుడు కాకుండా విజయ వాడలో విక్రయిస్తున్న మహిళల ముఠాను టాస్క్ ఫోర్స్, శాంతిభద్రతల విభాగం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. విక్రయానికి సిద్ధంగా ఉంచిన ఇద్దరు మగపిల్లలు, ఒక పాపను తమ సంరక్షణలోకి తీసుకు న్నట్లు విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు విలేకర్లకు వెల్లడించారు.**

**ఆయన వివరాల మేరకు..**

భవానీపురం కబేళా ప్రాంతానికి చెందిన బలగం సరోజిని (21). సంతానలేమితో బాధపడు తున్న మహిళలకు విజయలక్ష్మి అనే మహిళ ద్వారా ఎగ్స్ డొనేట్ చేసి డబ్బులు తీసుకునేది. ఇలాగే మరి కొందరితోనూ చేయించి కమీషన్ తీసుకునేది. హైద రాబాద్కు చెందిన ఓ మహిళ.. పిల్లలను విక్రయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని ఆమెకు ఆశ చూపించింది. దీంతో దిల్లీకి చెందిన ప్రీతి కిరణ్, అహ్మదాబా దకు చెందిన అనిల్తో పరిచయం పెంచుకుంది. వారు పిల్లలను తీసుకువచ్చి సరోజినికి విక్రయించేవారు. ఆమె రూ. 50వేల నుంచి రూ. లక్ష వరకు లాభం చూసుకుని.. బాబును రూ.5 లక్షలు, పాపను రూ.3 లక్షలకు విక్రయించేది. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చిన శిశువులను పాయకాపురం ప్రకాశ్నగ ర్లో ఉంటున్న తన బంధువులైన కొవ్వరపు కరుణశ్రీ (25), పెదాల శిరీష (26)లకు అప్పగిస్తే.. వారు సాకేవారు. కొనుక్కున్న వారికి శిశు వులను అప్పగించ డానికి అజిత్సింగ్నగర్కు చెందిన షేక్ ఫరీనా (26), షేక్ సైదాబీ (33)లను నియమించుకుంది.

**పక్కా సమాచారంతో దాడులు**

ప్రకాశ్ నగర్ లో పసిపిల్లల విక్రయంపై టాస్కోర్స్ పోలీసులకు సమాచారం అందింది. శనివారం తెల్ల వారుజామున పోలీసులు సోదాలు చేశారు. సూత్ర ధారి సరోజినితో పాటు సహకరిస్తున్న నలుగురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు చిన్నారులను.. శిశు సంరక్షణ అధికారులకు అప్పగిం చారు. మరో నలుగురు శిశువులను ఈ ముఠా విక్ర యించినట్లు గుర్తించారు. ఎవరికి విక్రయించారనేదా నిపై ఆరాతీస్తున్నారు. పోలీస్ కమిషనర్ ప్రత్యేక బృందాలను గుంటూరు, నరసరావుపేటకు పంపారు. ముగ్గురిని ఏలూరులో విక్రయించినట్లు తేలడంతో.. మరో మూడు బృందాలు అక్కడకు చేరుకున్నాయి.

**సరోజినిపై తెలంగాణ, మహారాష్ట్రలో కేసులు**

బలగం సరోజినిపై తెలంగాణలోని రాచకొండ కమిషనరేట్ పరిధి మేడిపల్లి పోలీస్టేషన్లో గత ఏడాది మే 22న కేసు నమోదైంది. ఆ కేసులో ఆమె అరెస్టయి ఆగస్టులో బెయిల్పై బయటకు వచ్చింది. ఈమెపై ముంబయిలో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులూ.. పిల్లల్ని విక్రయించేవే కావడం విశేషం. ఈమె గత 9 నెలల్లో 26 మంది పిల్లలను విక్రయించినట్లు పోలీసులు తెలిపారు. జైలుకు వెళ్లొ చ్చినా పద్ధతి మార్చుకోకుండా అవే నేరాలకు పాల్ప డుతుండటంతో ఆమెపై పీడీ యాక్ట్ పెడతామని సీపీ పేర్కొన్నారు. నిందితులపై జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com


# డీఈఐ విధానాల ముగింపు వేళ యూఎస్ మిలిటరీ హెల్త్ ఏజెన్సీ అధిపతి రాజీనామా



**వైవిధ్యం, సమానత్వం, ఏకీకరణ(డీఈఐ) విధానాలను పక్కనపెట్టాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలపై ఒత్తిడి తెస్తోంది. ఈ నేపథ్యంలో యూఎస్ ఆర్మీ లెఫ్టినెంట్ జనరల్, మిలిటరీ హెల్త్ ఏజెన్సీ అధిపతి అయిన టెలిటా క్రాస్లాండ్ పదవికి రాజీనామా చేసినట్లు పలు అంతర్జాతీయ నివేదికలు పేర్కొంటున్నాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చాక జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, ఇతర అధికారులను విధుల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అకస్మాత్తుగా మిలిటరీ హెల్త్ ఏజెన్సీ అధిపతి వైదొలగడం ప్రాధాన్యం సంతరించుకుంది.**

టెలిటా క్రాస్లాండ్ 32ఏళ్లపాటు దేశానికి, సైనిక ఆరోగ్య వ్యవస్థకు విశేష సేవలు చేశారని రక్షణ సహాయ కార్యదర్శి (ఆరోగ్య వ్యవహారాల) స్టీఫెన్ ఫెరారా అభినందించారు. ఆమె చేసిన కృషికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే పదవీకాలం పూర్తి కాకముందే ఆమె అకస్మాత్తుగా ఎందుకు రాజీనామా చేశారనే విషయం మాత్రం వెల్లడించలేదు. దీనిపై స్పష్టత ఇవ్వడానికి పెంటగాన్ సైతం నిరాకరించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

గతేడాది హెల్త్ ఏజెన్సీ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఓ కథనంలో క్రాస్లాండ్ తాను నల్లజాతి మహిళను అయినందువల్ల ఆర్మీలో తగిన గుర్తింపు రాలేదని రాసుకొచ్చారు. "నల్లజాతి మహిళ అనే కారణాన్ని నేను చేసే విధుల్లో ఎప్పుడూ చూపను. నేను మిలిటరీలో బాధ్యతలు సరిగా నిర్వర్తించనందుకు కాకుండా.. నల్లజాతికి చెందిన మహిళగా ఆర్మీలో కొనసాగడంలో ఎదురయ్యే సవాళ్లు చాలా ఉన్నాయి" అని ఆమె పేర్కొన్నారు.

# ఖలిస్థానీ ఉగ్రవాదంపై కథనాన్ని తొలగించిన హార్వర్డ్ జర్నల్

**ఖలిస్థానీ ఉగ్రవాదం విషయంలో హార్వర్డ్ యూనివర్సిటీ చర్య వివాదాస్పదంగా మారింది. తన హార్వర్డ్ ఇంటర్నేషనల్ రివ్యూలో నుంచి 'ఖలిస్థానీ ఉగ్రవాదం ఇండో-కెనడియన్ సంబంధాలను ఎలా ప్రభావితం చేస్తోంది' అనే కథనాన్ని తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ చర్యకు వ్యతిరేకంగా పలువురు విద్యార్థులు, ఖలిస్థానీ వ్యతిరేకులు నిరసన చేపట్టారు. ఒక ప్రముఖ యూనివర్సిటీ ఉగ్రవాదుల ఒత్తిడికి తలవంచి ఇటువంటి చర్యలు తీసుకోవడం సరైన చర్య కాదని వారు పేర్కొన్నారు. తమకు వ్యతిరేకంగా గళాన్ని వినిపిస్తున్న వారిని అణచివేయడంలో భాగంగా ఉగ్రవాదులు ఈ కుట్రకు పాల్పడడం ప్రమాదకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.**

పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చెందిన జైనా ధిల్లాన్ అనే స్కాలర్ 'ఎ థ్రోన్ ఇన్ ది మేపుల్: హౌ ది ఖలిస్థాన్ క్వశ్చన్ ఈజ్ రీషేపింగ్ ఇండియా-కెనడా రిలేషన్స్' అనే కథనాన్ని రాశారు. దీనిని ఫిబ్రవరి 15న హార్వర్డ్ ఇంటర్నేషనల్ రివ్యూ ప్రచురించింది. అనంతరం ఫిబ్రవరి 22న కథనాన్ని, రచయితకు సంబంధించిన సమాచారాన్ని తొలగించింది. కథనంలో పలు మార్పులు చేయాలని రచయితకు సూచించింది. భారతదేశంలో ఖలిస్థానీ ఉగ్రవాద చరిత్ర, కెనడాలో దాని ఎదుగుదల, ఇండో-కెనడా సంబంధాలపై ప్రతికూల ప్రభావం గురించి ఇందులో స్పష్టంగా



వివరించారు.

### మాటలే.. మంటలై

హార్వర్డ్‌పై ఖలీస్థానీ ఉగ్రవాద అనుకూల సంస్థలు ఒత్తిడి చేయడంతోనే ఈ చర్యలు తీసుకొని ఉంటుందని రచయిత జైనా ధిల్లాన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కథనం వాస్తవాలకు నిదర్శనమని..కాబట్టి ఎటువంటి మార్పులు చేయనని ఆమె తేల్చి చెప్పారు. "హార్వర్డ్ యూనివర్శిటీ చర్యలు ఉగ్రవాద సంస్థల బెదిరింపులకు అనుగుణంగా ఈ విశ్వవిద్యాలయం పని చేస్తుందనే విషయం స్పష్టమైంది. ఇక్కడ ఎటువంటి విషయాలు బోధించవచ్చో లేదో అనేది అధికారులు కాకుండా బయటి వ్యక్తులు నిర్ణయిస్తున్నట్లు ఉంది. తొలగించిన కథనాన్ని యూనివర్సిటీ వెంటనే పునరుద్ధరించి, బహిరంగ క్షమాపణలు చెప్పాలి" అని అమెరికన్-హిందూ కార్యకర్త వసంత్ భట్టల్ డిమాండ్ చేశారు.

# అమెరికాలో అక్రమ వలసలు గణనీయంగా తగ్గాయి: ట్రంప్

**తాను తీసుకున్న చర్యల వల్లే అమెరికా-మెక్సికో సరిహద్దుల్లో అక్రమ వలసలు భారీగా తగ్గినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అక్రమ వలసదారులను ఆయన ఆదేశాల మేరకు ప్రత్యేక విమానాల్లో వారి స్వదేశాలకు తిరిగి పంపిన విషయం తెలిసిందే. తాను విధించిన కఠినమైన ఇమిగ్రేషన్ విధానాలతో ఫిబ్రవరిలో అక్రమ వలసల సంఖ్య చరిత్రలోనే అతి తక్కువ స్థాయికి చేరాయని ట్రంప్ వెల్లడించారు. ఇంతటితో అమెరికాపై అక్రమ వలసదారుల దండయాత్ర ముగిసిందని అభివర్ణించారు.**



ఫిబ్రవరిలో కేవలం 8,326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు. జో బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశంలోకి మూడు లక్షలమంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ (%జద్రీూ%) విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్లు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.


### దేశాధినేతలకు ఆగ్రహం వస్తే.. చరిత్రపై చెరగని ముద్రవేసిన మాటల యుద్ధాలివి

ట్రంప్ ప్రకటనను పలు వార్తా సంస్థలు తప్పుబట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని దుయ్యబట్టాయి. అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్లు పేర్కొంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన మొదటి వారంలో 7,287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్లు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని.. కేవలం 65శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

రెండోసారి అమెరికా పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. కఠిన నిర్ణయాలతో వారిని దేశం నుంచి సాగనంపే ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా అక్రమంగా వలస వెళ్లిన కొందరు భారతీయుల్ని సైనిక విమానాల్లో వెనక్కి పంపించారు. భారత్ కూడా ఆ చర్యలకు మద్దతు పలికింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఎందుకంటే అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని స్పష్టం చేసింది.

# బ్లూ ఘోస్ట్.. జాబిల్లిపై అడుగుపెట్టిన ప్రైవేటు ల్యాండర్

**అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్ చరిత్ర సృష్టించింది. ఈ సంస్థ ప్రయోగించిన 'బ్లూ ఘోస్ట్ అనే వ్యోమనౌక జాబిల్లి ఉపరితలంపై విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఫైర్‌ఫ్లైకు చెందిన మిషన్ కంట్రోల్ ఈ విషయాన్ని నిర్ధరించింది. 'చంద్రుడిపై ఉన్నాం. ల్యాండర్ స్థిరమైన స్థితిలో ఉంది' అని ప్రకటించింది. తద్వారా చందమామపై కూలిపోకుండా, పడిపోకుండా.. సరైన స్థితిలో వ్యోమనౌకను ల్యాండ్ చేసిన తొలి ప్రైవేటు సంస్థగా నిలిచింది.**



ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి జనవరి 15న స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన ఫాల్కన్-9 రాకెట్.. బ్లూ ఘోస్ట్‌తోపాటు జపాన్‌కు చెందిన మరో ల్యాండర్ 'హకుటో-ఆర్2'ను నింగిలోకి తీసుకెళ్లింది. బ్లూ ఘోస్ట్ ల్యాండర్ పొడవు రెండు మీటర్లు. ఇది జాబిల్లి కక్ష్య నుంచి ఆటోపైలట్ మోడ్‌లో కిందికి ప్రయాణిస్తూ.. ఈశాన్య అంచున ఉన్న మోన్స్ లాట్రెయిల్ సమీపంలో దిగింది. తొలి ఫొటోను పంపించింది. అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు సంబంధించిన 10 ప్రయోగాలను నిర్వహించనుంది. చందమామ ధూళిని సేకరించేందుకు వాక్యూమ్ వినియోగం, చంద్రుడి ఉపరితలం కింద ఉష్ణోగ్రతలను కొలవడానికి డ్రిల్లింగ్ చేయడం, వ్యోమగాముల స్పేస్‌సూట్‌లు, పరికరాలకు అంటుకునే హానికరమైన ధూళిని తొలగించే మరో పరికరాన్ని పరీక్షించడం తదితరాలు ఇందులో ఉన్నాయి.

అమెరికాలో అక్రమ వలసలు
గణనీయంగా తగ్గాయి: ట్రంప్

టెక్సాస్‌కు చెందిన 'ఇన్‌ట్యూయిటివ్ మెషీన్స్' సంస్థ ప్రయోగించిన ల్యాండర్ కూడా గురువారం జాబిల్లిపై దిగేందుకు సిద్ధంగా ఉంది. దక్షిణ ధ్రువానికి 160 కిలోమీటర్ల దూరంలో దీన్ని దించేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. గతేడాది ఇదే సంస్థ ప్రయోగించిన మొదటి ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై ఒరిగిపోయింది. మరోవైపు.. బ్లూ ఘోస్ట్‌తోపాటే నింగిలోకి వెళ్లిన 'హకుటో-ఆర్2'.. మే చివర్లో లేదా జూన్ మొదట్లో దిగనుంది. జాబిల్లిపై ల్యాండింగ్ కోసం ఐస్పేస్ చేస్తున్న రెండో ప్రయత్నమిది. రెండేళ్ల కిందట ప్రయోగించిన మొదటి ల్యాండర్ చందమామ ఉపరితలంపై కూలిపోయింది.

# గాజాకు వెళ్లే మానవతా సాయాన్ని అడ్డుకుంటున్నాం: ఇజ్రాయెల్

**తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, దీనికి హమాస్ నిరాకరించింది. దీంతో గాజాకు అందే మానవతాసాయాన్ని తాము అడ్డుకుంటామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రధాని కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించింది.**

'తొలి దశ ఒప్పందం ముగియడంతో దాన్ని కొనసాగించే ప్రతిపాదనను మేము అంగీకరించాం. కానీ, హమాస్ నిరాకరించింది. ఈ నేపథ్యంలోనే నేటి ఉదయం నుంచి గాజాలోకి వెళ్లే అన్ని వస్తువుల సరఫరాలను నిలిపివేయాలని ప్రధాని నెతన్యాహు (%దీవఅయిఖఎఱఅ చీమ్ఖఅఖ్యష్ట్రబ%) నిర్ణయించుకున్నారు. మా బందీలను విడుదల చేయకుండా పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించేది లేదు. ఈ ప్రతిపాదనకు అంగీకరించకపోతే ఆ సంస్థ తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుంది' అని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

ఇటీవల ఈజిప్టు, ఖతార్ దేశాల మధ్యవర్తిత్వంలో ఇజ్రాయెల్-హమాస్ (%×ంత్శీఖవశ్రీ-ఖఝం%)ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇది శనివారంతో ముగిసింది. ఈ క్రమంలోనే



రంజాన్ సందర్భంగా తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకు పొడిగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కోఫ్ ప్రతిపాదించారు. ఇందులో భాగంగా హమాస్ తమ ఆధీనంలోని పలువురు బందీలను విడుదల చేయాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ తెలిపింది. దీనికి హమాస్ నిరాకరించింది. ఈ క్రమంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. దీనిపై హమాస్ స్పందించాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. రెండో దశ కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలు కైరోలో కొనసాగుతున్నాయి.

# మేనల్లుడు ఆకాశ్‌ను పార్టీ బాధ్యతల నుంచి తొలగించిన మాయావతి

న్యూఢిల్లీ మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షురాలు మాయావతి తన రాజకీయ వారసుడిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా తాజాగా నిర్వహించిన పార్టీ సమావేశం అనంతరం ఆకాశ్ విషయంలో ఆమె సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి చెందిన అన్ని పదవుల నుంచి అతడిని తొలగిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న అతడి తండ్రి ఆనంద్ కుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ రామ్‌జీ గౌతమ్‌ను కొత్త జాతీయ స్థాయి సమన్వయకర్తలుగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లోని బహుజన సమాజం అభివృద్ధి చెందడం రాష్ట్ర ప్రగతికి మాత్రమే కాకుండా యావత్ దేశాభివృద్ధికి అవసరమని మాయావతి ఉద్ఘాటించారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జన్మదిన వేడుకలకు సంబంధించిన ప్రణాళికలను వివరిస్తూ.. ఆయన సిద్ధాంతాలను పార్టీ ఎప్పటికీ నిబద్ధతతో పాటిస్తుందని అన్నారు. వాటి ప్రకారమే పార్టీలో పని చేసే తన కుటుంబసభ్యులను తాను ఎన్నడూ వ్యతిరేకించలేదని తెలిపారు. అయితే పార్టీ విధానాలకు హాని కలిగించే విధంగా వారిలో ఎవరైనా తన పేరును దుర్వినియోగం చేస్తే, వెంటనే వారిని పార్టీ నుంచి తొలగిస్తానని పేర్కొన్నారు. ఈ నియమానికి అనుగుణంగానే బీఎస్పీ సంస్థాగత బలాన్ని బలహీనపరచడానికి ప్రయత్నించిన ఆకాశ్ మామ అశోక్ సిద్ధార్థ్‌ను గతంలో పార్టీ నుంచి బహిష్కరించారని..ఇప్పుడు తన అల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను కూడా పార్టీ బాధ్యతల నుంచి తప్పిస్తున్నానని స్పష్టం చేశారు. సిద్ధార్థ్ చర్యలు ఇప్పటికే ఆకాశ్ రాజకీయ జీవితాన్ని ప్రభావితం చేస్తుండడం వల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

తన సోదరుడు ఆనంద్ కుమార్‌కు పార్టీ వ్యవహారాలను నిర్వహించగల సామర్థ్యం ఉందని..అతడిపై తాను పెట్టుకున్న నమ్మకాన్ని ఎన్నడూ వమ్ముకానీయలేదని అన్నారు.బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి గతంలో తన రాజకీయ వారసుడిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను ప్రకటించి..తర్వాత ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. ఆకాశ్ ఇంకా పరిణతి సాధించలేదని అప్పట్లో పేర్కొన్నారు. మరలా గతేడాది జూన్‌లో ఆయనను తన రాజకీయవారసుడిగా..పార్టీ జాతీయ సమన్వయకర్తగా ప్రకటించారు. పార్టీలో పూర్తి పరిణతితో పనిచేసేందుకు ఆకాశ్‌కు మళ్లీ అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు.



# క్రాంతినగర్లో కార్పొరేటర్ 'గల్లా' పర్యటన..



గాజువాక మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి 63వ వార్డు క్రాంతినగర్లో ఆదివారం స్థానిక కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు గల్లా చిన్న విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలైన క్రాంతినగర్, చింతల్లోవ, కాకం లోవలలో పలు అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజలు పలు ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చారని ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం తెదేపా కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను అందజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు బొండా క్రిష్ణ, హనుమంతు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ బీచ్‌కి బ్లూఫ్లాగ్ గుర్తింపు రద్దు



విశాఖపట్నం మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్‌గా విశాఖలోని రుషికొండకు పేరుంది. అంతటి ప్రాధాన్యమున్న గుర్తింపు ఇప్పుడు తాత్కాలికంగా రద్దయింది. దీంతో తీరంలోని జెండాలను పర్యాటకశాఖ అధికారులు శనివారం కిందకు దించేశారు. రుషికొండ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫ్లాగ్ బీచ్‌గా 2020లో ధ్రువీకరించారు. ఈ గుర్తింపును డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందిస్తుంది. కొంతకాలంగా బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం, నడక మార్గాలు దెబ్బతినడం వంటివి చోటుచేసుకున్నాయి. మూత్రశాలలు, దుస్తులు మార్చుకునే గదులు తీసికట్టుగా మారాయి. నిర్వహణ అధ్వానంగా ఉన్న చిత్రాలతో కొందరు డెన్మార్క్ సంస్థకు గత నెల 13న ఫిర్యాదు చేశారు.

## ప్రైవేటుకు అప్పగించడంతోనే..

వైకాపా ప్రభుత్వంలో బీచ్ నిర్వహణ వివాదాస్పదమైంది. 2018లో తెదేపా ప్రభుత్వంలో రూ.7 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో తీరంలో మౌలిక వసతులు కల్పించారు. ఆ పనులు చేసిన సంస్థే కొద్దిరోజులు నిర్వహణను చేపట్టింది. తర్వాత చాలాకాలం ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ బీచ్‌ను నిర్వహించింది. రెండేళ్ల క్రితం నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించేశారు. ప్రైవేటు సంస్థ తగిన సిబ్బందిని నియమించక ప్రమాణాల్ని గాలికొదిలేసింది. గత ఏడాది నవంబరుతో ఆ సంస్థ నిర్వహణ గడువు ముగిసింది.

# నా కుమార్తెకు పోకిరీల వేధింపులు - కేంద్ర మంత్రి ఖడ్సే

మహారాష్ట్రలో శాంతిభద్రతలపై కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్సే ఆందోళన వ్యక్తం చేశారు. జల్‌గావ్ జిల్లా ముక్తాయ్‌నగర్‌లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న తన కుమార్తెను కొందరు యువకులు వేధించారని (%ఝుతీఝంంఎవత్%) పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. "మహాశివరాత్రి సందర్భంగా మా ప్రాంతంలో ఏటా సంత్ ముక్తాయ్ యాత్ర నిర్వహిస్తారు. ఇటీవల నిర్వహించిన స్నేహితులతో కలిసి ఆ యాత్రకు వెళ్తానని నా కుమార్తె కోరడంతో సెక్యూరిటీ సాయంతో అక్కడకు పంపించాను. ఆ సమయంలో కొందరు యువకులు వారిని వెంబడించి వేధించారు. అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైనా దురుసుగా ప్రవర్తించారు. గుజరాత్ పర్యటన నుంచి నేను ఇంటికి రాగానే మా అమ్మాయి ఈ విషయం చెప్పింది. ఓ ఎంపీ లేదా కేంద్ర మంత్రి కుమార్తెకే ఇటువంటి దుస్థితి ఎదురైతే.. సాధారణ మహిళలు పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశా" అని కేంద్ర మంత్రి ఖడ్సే మీడియాకు వెల్లడించారు.

ఇదే అంశంపై రక్షా ఖడ్సే మామ, మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖడ్సే మాట్లాడుతూ.. "ఈ యువకులపై గతంలోనూ పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అబ్బాయిలు కరుడుగట్టిన నేరస్థులు. మహారాష్ట్రలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. నేరస్థులు పోలీసులకు భయపడటం లేదు. బాధిత అమ్మాయిలు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. వారి తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెల పేర్లు బయటకు రావద్దని భావిస్తున్నారు. మాకు ప్రత్యామ్నాయం లేకనే ఫిర్యాదు చేశాం" అన్నారు. "పోలీస్ స్టేషన్‌కు వెళితే రెండు గంటలు మమ్మల్ని కూర్చోబెట్టారు. అమ్మాయిల విషయం కావడంతో పునరాలోచించుకోవాలని పోలీసులు మాకు చెప్పారు. యువకులు పోలీసులపైనా దాడి చేసిన సందర్భాలున్నాయి. వాళ్లు ఎంతగా తెగిస్తారో వీటిని బట్టి ఊహించుకోవచ్చు. వీళ్లకు రాజకీయ నాయకుల అండ ఉంది. ఇదే విషయంలో డీఎస్పీ, ఐజీతోనూ మాట్లాడాను" అని ఖడ్సే ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏయూ ప్రతిష్ట పెంచుతా

## ఉప కులపతి డాక్టర్ గంగవంశం పైడి రాజశేఖర్

సింహాచలం మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ప్రతిష్ట పెంచేలా బాధ్యతలు నిర్వహిస్తానని ఏయూ ఉప కులపతి డాక్టర్ గంగవంశం పైడి రాజశేఖర్ అన్నారు. వీసీగా బాధ్యతలు తీసుకున్న ఆయన కుటుంబ సమేతంగా శనివారం సాయంత్రం సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన విలేఖరులతో వీసీ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం తనకు ఉన్నతమైన బాధ్యతను అప్పగించినందుకు ధన్యవా దాలు చెప్పారు. పవరు, పరపతి కంటే బాధ్యతలు గొప్పవని అన్నారు. భగవంతుడి ఆశీస్సులు, ఆత్మీయుల ప్రోత్సాహంతో ఏయూ ప్రతిష్ట పెంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వీసీ చెప్పారు. ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు వీసీకి స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. అడివివరం గ్రామంలోనే పుట్టి పెరిగి వైస్ చాన్స్ లర్ స్థాయికి ఎదిగిన రాజశేఖర్కి అందరూ శుభాకాంక్షలు తెలిపారు. వీసీ కప్ప స్తంభం ఆలింగనం చేసుకు న్నారు. అంతరాల యంలో అర్చకులు వీసీ కుటుంబ సభ్యుల పేరున అష్టోత్తరం శతనామార్చన



చేసారు. గోదాదేవి సన్నిధిలో మంగళ హారతులిచ్చారు. బేడా మండపంలో ఆశీనులైన వీసీని అర్చకులు, వేద పండితులు ఆశీర్వదించారు. స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రం ప్రసాదాలను అధికారులు వీసికి అందించారు. అంతకు ముందు ఆయన అడివివరం గ్రామ దేవత శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. చిన్ననాటి స్నేహితులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులు వీసీకి ఘనంగా స్వాగతం పలికారు. ఆత్మీయ పలకరింపుతో చిన్ననాటి రోజులను గుర్తుచేసుకు న్నారు. కారు దిగుతూనే ప్రాథమిక విద్య బోధన చేసిన తెలుగు ఉపాధ్యాయుడు సత్యనారాయణ కి పాదాభివందనం చేసి గురుభక్తిని చాటుకున్నారు రాజశేఖర్ తనతోపాటు చదువుకున్న, ఆడుకున్న స్నేహితులను పేరుపెట్టి ఆప్యాయంగా పలకరించారు. పాఠశాలలో లెక్కలు మాష్టారు లేకపోవడంతో తెలుగు మాష్టారు సైన్సు మాష్టారు సహకారంతో లెక్కలు బోధించిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకుని చెప్పారు. ఏడవ తరగతిలో తనతో పాటు లెక్కల్లో పోటీ పడి చదివిన స్నేహితుడు వైడివి పేరున ప్రస్తావించి మరీ తెలుగుమాష్టారి గొప్పతనాన్ని గుర్తుచేసారు. తమకెం తో గర్వంగా ఉందని ఉపాధ్యాయులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. శత వసంతాల సంబరాలు జరుపుకోబో తున్న ఆంధ్ర విశ్వ కళాపరిషత్ చరిత్రక ఘట్టంలో వీసీ గా బాధ్యతలు నిర్వహించే భాగ్యం దక్కడంపై అంతా సంతోషం వ్యక్తం చేశారు.

# ఉత్తరాంధ్ర నినాదానికి గౌరవం దక్కింది

## ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి

విశాఖపట్నం మార్చి 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



దేశంలోనే గొప్ప గుర్తింపు కలిగిన, శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతున్న ప్రతిష్టాత్మక ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ గా ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రొఫెసర్ ను నియమించడం. ఏయూ వీసీ గా నియమితులైన ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఖరగ్పూర్ ఐఐటి ప్రొఫెసర్ ఆచార్య జిపి రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర జిల్లాల విశ్వవిద్యాలయాలు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఆచార్యులనే వైస్ ఛాన్సలర్ లుగా నియమించాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయడు గారికి విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కు ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కు స్థానిక మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ప్రత్యక్షంగా, పరుక్షంగా వినతి పత్రాలు అందజేయగా ఉత్తరాంధ్ర విద్యార్థులు యువత యొక్క దశాబ్దాల కల నెరవేరుస్తూ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రొఫెసర్ ఆచార్య జిపి రాజశేఖర్ ను ఏయు వైస్-ఛాన్సలర్ గా నియమించడం చాలా ఆనందంగా ఉందని, ఈ నియామకం ఉత్తరాంధ్ర మనోభావాలను ఆత్మగౌరవాన్ని గౌరవించి ఉత్తరాంధ్ర నినాదాలు పరిగణలోనికి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, ఏయూకి ఉత్తరాంధ్ర ఆచార్యులు ప్రొఫెసర్ జిపి రాజశేఖర్, కృష్ణ విశ్వవిద్యాలయానికి ఉత్తరాంధ్ర ఆచార్యులు ప్రొఫెసర్ కూన రాంజీ ని నియమించడం హర్షించదగ్గ విషయమని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అనేకమార్లు ఉత్తరాంధ్రకు న్యాయం చేయాలని, ఉత్తరాంధ్ర ఆచార్యులను మాత్రమే ఉత్తరాంధ్ర విశ్వవిద్యాలయాలకు వీ సీ లుగా నియామకం చేయమని విజ్ఞప్తులు మరియు ఉద్యమాలు చేసినా కనీసం పట్టించుకోని అప్పటి వైకాపా ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం మా ఉత్తరాంధ్ర కు న్యాయం చేయడం హర్షించదగ్గ విషయమని, ఈ విషయంలో ఉత్తరాంధ్ర ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కి రుణపడి ఉంటారని తెలిపారు.

ఉత్తరాంధ్ర విద్యార్థి సేన యొక్క ఉత్తరాంధ్ర వాదాన్ని పరిగణలోకి తీసుకుని నియామకాలు జరిపిన రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు గారికి నారా లోకేష్ గారికి పవన్ కళ్యాణ్ గారికి ఉత్తరాంధ్ర జిల్లాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య జిపి రాజశేఖర్ కు విశ్వవిద్యాలయ సమస్యలను వివరిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన దగ్గర నుంచి ఇప్పటివరకు అడ్మిషన్లలోను నియామకాలలనూ ఉత్తరాంధ్ర జిల్లాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నివృత్తి చేసి ఉత్తరాంధ్ర జిల్లాలు చెందిన అర్హులైన నిరుద్యోగులను అధ్యాపకులుగా నియామకం చేసి ఉత్తరాంధ్రకు న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. శతాబ్ది కాలం పూర్తి చేసుకుంటున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం లో వందలాదిమంది ఆచార్యులలో కేవలం ఏక సంఖ్య కు మాత్రమే ఉత్తరాంధ్ర ఆచార్యులు పరిమితమవడం ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం జరగడమేనని తెలియజేశారు. ఇకనైనా వాస్తవాలను పరిగణలోకి తీసుకుని ఉత్తరాంధ్ర విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్లు నియామకాలలో అర్హులైన ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువతతో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లాడి వీరభద్రరావు, డాక్టర్ దంతేశ్వర పట్నాయక్, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఏయూ ఇంచార్జ్ కంటంరెడ్డి సూర్యనారాయణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# విరాట్ నా చిన్ననాటి హీరో..

## పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్

ఒకే ఒక్క హావభావంతో క్రికెట్ వర్గాల్లో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ చర్చనీయాంశంగా మారిపోయాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్‌ను అబ్రార్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత అతడి చేసిన సైగలు వైరల్‌గా మారింది. మ్యాచ్‌లో పాక్ చిత్తుగా ఓడిపోవడంతో అబ్రార్‌పై విమర్శలొచ్చాయి. మరోవైపు విరాట్ కోహ్లీ సెంచరీతో టీమ్‌ఇండియాను గెలిపించాడు. మ్యాచ్ అనంతరం అబ్రార్‌ను కోహ్లీ () ప్రశంసించాడు. తాజాగా అబ్రార్ సోషల్ మీడియాలో కోహ్లీని ఉద్దేశించి పోస్టు పెట్టాడు.




"నా చిన్ననాటి హీరో విరాట్ కోహ్లీకి బౌలింగ్ చేసే అవకాశం దక్కింది. అతడు కేవలం మ్యాచ్ సమయంలోనే క్రికెటర్‌గా ఉంటాడు. వ్యక్తిగతంగా చాలా మంచివాడు. మైదానంలోనే కాకుండా.. బయటా స్ఫూర్తి నింపడంలో కోహ్లీ ముందుంటాడు. అదే అతడిలో గొప్పదనం" అని అబ్రార్ పోస్టు చేశాడు.

### స్పెషల్ మ్యాచ్‌కు అనుష్క

వన్డే కెరీర్‌లో విరాట్ కోహ్లీ 300వ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. న్యూజిలాండ్ (%×చీణ జం ధ్గీ%)తో ఇవాళ టీమ్‌ఇండియా లీగ్ స్టేజ్‌లో చివరి మ్యాచ్ ఆడనుంది. ఇలాంటి మైలురాయి మ్యాచ్‌ను వీక్షించేందుకు విరాట్ భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మ దుబాయ్‌కు చేరుకుంది. విరాట్ సోదరుడు వికాస్ కోహ్లీ కూడా వచ్చారు. పాక్‌తో పోరు అనంతరం దాదాపు 10 రోజుల తర్వాత భారత్ మళ్లీ బరిలోకి దిగుతోంది ఇప్పుడే కావడం గమనార్హం. విదేశీ పర్యటనకు టీమ్ ఇండియా వెళ్లినప్పుడు.. కుటుంబ సభ్యులతో కేవలం రెండు వారాలే (పర్యటన 45 రోజులైతే) మాత్రమే ఉండేందుకు ఆటగాళ్లకు వెసులుబాటు ఉంది. నెల రోజుల పర్యటనలోపే ఉంటే మాత్రం వారం రోజులపాటు ఉండొచ్చు. మార్గదర్శకాలను

# కోహ్లీ పోరాట స్ఫూర్తే అతడిని దిగ్గజం చేసింది: వివ్ రిచర్డ్స్

**ఓటమిని అంగీకరించకుండా తుదివరకు విజయం కోసం పోరాడే స్ఫూర్తే కోహ్లీని దిగ్గజం చేసిందని వెస్టిండీస్ మాజీ సూపర్‌స్టార్ వివ్ రిచర్డ్స్ పేర్కొన్నాడు. తాజాగా 300వ వన్డే మ్యాచ్ ఆడుతున్న సందర్భంగా విరాట్‌ను పొగడ్తలతో ముంచెత్తాడు. ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ సందర్భంగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "అతడు మా అందరికీ సమాధానం ఇస్తాడని అనుకొన్నాం. కచ్చితంగా దానిపై అతడు శ్రమిస్తాడని భావించాము. కానీ, ఆ మ్యాచ్‌లో అంతగా రాణించలేదు. ఆ తర్వాత మ్యాచ్‌లో మాత్రం అద్భుతమైన శతకంతో ఫామ్‌ను అందుకొన్నాడు. నేను చెప్పేది అలాంటి పోరాటపటిమే అతడిని లెజెండరీ స్థాయిలో ఉంచుతుంది.**

ఆటగాళ్లు కెరీర్‌లో కిందకు పడిన ప్రతిసారీ తిరిగి కోలుకోవడం సాధ్యం కాదు. కానీ, వారిలో ఉండే పోరాట స్ఫూర్తి, శక్తి, బాగా ఆడాలనే తపన వంటివి వారిని ఉన్నత స్థానాలకు చేరుస్తాయి. అతడు (విరాట్) కెరీర్‌లో క్లిష్ట సమయాలను ఎదుర్కోగలడు.. అలా ఎదుర్కొనే.. మళ్లీ పుంజుకొన్నాడు" అని రిచర్డ్స్ పేర్కొన్నాడు. విరాట్ ఇటీవలే ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో శతకంతో జట్టును విజయతీరాలకు చేర్చాడు.

### కోహ్లీ విపరీతంగా శ్రమిస్తాడు: గ్లెన్ ఫిలిప్స్



తాజాగా మ్యాచ్ న్యూజిలాండ్ ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్ కూడా కోహ్లీని ఆటతీరును కొనియాడాడు. గతంలో తాను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడిన సమయంలో విరాట్‌తో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకొన్న విషయాన్ని గుర్తు చేసుకొన్నాడు. "కచ్చితంగా విరాట్ అద్భుతమైన ఆటగాడు. అతడితో నాకు కొంచెం వ్యక్తిగత పరిచయం కూడా ఉంది. చాలా కష్టపడతాడు. అతడు ఆటకు, ఇండియన్ క్రికెట్‌కు, యువ ఆటగాళ్లకు చేసింది అద్భుతం" అని పేర్కొన్నాడు.

విరాట్ తాజాగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో కలిపి కెరీర్‌లో 300 వన్డేలు ఆడినట్లయింది.

కోహ్లీ కెరీర్‌లో 200వ వన్డే కూడా కివీస్‌తోనే ఆడటం గమనార్హం. ప్రపంచంలో 300 వన్డేలు ఆడిన 18వ ఆటగాడిగా.. భారత్ తరఫున 7వ ప్లేయర్‌గా నిలిచాడు. ఇక 100 టెస్ట్‌లు, 100 టీ20లు, 300 వన్డేలు ఆడిన ఏకైక ఆటగాడు కూడా కోహ్లీనే.

న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు ముందు కోహ్లీని జట్టు సభ్యులు అభినందించారు. ఈ మ్యాచ్‌లో 11 పరుగులు చేశాడు. హెన్రీ బౌలింగ్‌లో ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరుకొన్నాడు.

# భారత లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్ బౌలర్లపై కివీస్ ఫోకస్



ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్‌కు ముందు భారత్ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన ఎడమ చేతివాటం స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు న్యూజిలాండ్ సిద్ధమైంది. అందుకోసం స్థానిక అకాడమీలోని ఎడమచేతి వాటం స్పిన్నర్లతో ఆ జట్టు బ్యాటర్లు సాధన చేశారు. భారత జట్టులో రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్ లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్లు.

### సచిన్ వారసత్వం..
### ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీనే 'కింగ్'!

టీమ్‌ఇండియా స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌తో కివీస్‌కు ప్రమాదం పొంచి ఉందని క్రికెట్ విశ్లేషకుల అంచనా. దీంతో టామ్ లేథమ్, ఆల్ రౌండర్ మైకెల్ బ్రాస్‌వెల్ స్పిన్నర్లే లక్ష్యంగా ప్రాక్టీస్ చేశారు. అంతకుముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కివీస్ ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్ దుబాయ్ పిచ్‌పై స్పందించాడు. "వికెట్ కొంచెం మందకొడిగా ఉంది. బంతి తిరిగే అవకాశాలు ఎక్కువ. భారత్‌కు ముగ్గురు నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. స్ట్రైక్‌ను రొటేట్ చేయడం అత్యంత కీలకం. అప్పుడే పరుగులు రాబట్టడం సులువు" అన్నాడు.

### మేం అవేవీ పట్టించుకోం: ఫిలిప్స్

"భారత్‌కు దుబాయ్ పిచ్ అడ్వాంటేజ్‌గా మారుతుందనే వ్యాఖ్యలను మేం పట్టించుకోం. మా దృష్టంతా మ్యాచ్‌పైనే. టోర్నమెంట్‌లో విజయం సాధించేందుకే ఇక్కడికి వచ్చాం. మా చేతుల్లో ఉండేవాటినే మేం నియంత్రించగలం. అంతేకానీ, మరే ఇతర అంశాలపై ఫిర్యాదు చేయదల్చుకోలేదు. మా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు చివరి వరకూ ప్రయత్నిస్తాం" అని గ్లెన్ ఫిలిప్స్ వ్యాఖ్యానించాడు.

# సెమీస్‌లో ఆసీస్‌తోనే భారత్ ఆడాలి: సునీల్ గావస్కర్

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ స్టేజ్‌లో భారత్ తన చివరి మ్యాచ్‌ను న్యూజిలాండ్‌తో ఆడేందుకు సిద్ధమైంది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్‌లో ఆసీస్‌తో తలపడనుంది. ఓడిన టీమ్ మరో సెమీస్‌లో దక్షిణాఫ్రికాను ఢీకొట్టనుంది. అయితే, కివీస్‌పై టీమ్‌ఇండియా గెలిచి.. సెమీస్‌లో ఆస్ట్రేలియాతో ఆడాలని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. దానికి కారణం ఏంటో విశ్లేషించాడు.**

"సెమీస్‌కు చేరిన ఏ జట్టూ చిన్నదేమీ కాదు. అందుకే, ఎక్కడా ఏ తప్పు చేయకూడదు. ఇప్పుడు నాకౌట్ స్టేజ్‌కు వచ్చేశాం. ఆ మ్యాచ్‌లో గెలిస్తేనే ముందుకు వెళ్తాం. నేను మాత్రం సెమీస్‌లో ఆసీస్‌తోనే భారత్ ఆడాలని కోరుకుంటా. ప్రధాన బౌలర్లు లేకుండా ఈసారి ఆ జట్టు బరిలోకి దిగింది. టీమ్‌ఇండియాతో పోలిస్తే అనుభవం తక్కువే. స్టార్క్, కమిన్స్, హేజిల్‌వుడ్ ఆడుంటే ఆ జట్టు పరిస్థితి వేరుగా ఉండేది. గ్రూప్ దశలో బ్యాటర్లు సత్తా చాటడంతో ఆసీస్ సెమీస్‌కు చేరుకోగలిగింది" అని గావస్కర్ తెలిపాడు.

"న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తే బాగుంటుంది. కివీస్ స్పిన్‌ను ఆడటంలో ఇబ్బందిపడుతుందనే విషయాన్ని గౌతమ్ గంభీర్ గ్రహించాలి. అందుకే, నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగడం సరైందే అవుతుంది. హార్దిక్ పాండ్య పాక్‌పై నాణ్యమైన బౌలింగ్ వేశాడు. కివీస్‌తో పోరులో షమీతో కలిసి పాండ్య కొత్త బంతిని పంచుకోవాలి. అప్పుడు నలుగురు స్పిన్నర్లతో ఆడే అవకాశం వస్తుంది. ఇందులో ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు. ఇక టాస్ నెగ్గాక తొలుత బ్యాటింగ్ చేసేందుకు టీమ్‌ఇండియా మొగ్గు చూపాలి. వేడి వాతావరణం వల్ల పిచ్ మరింత నెమ్మదిస్తుంది. ఎవరైతే టాస్ నెగ్గుతారో ఆ జట్టు ఫస్ట్ బ్యాటింగ్ తీసుకుంటుందనుకుంటున్నా. స్కోరు బోర్డుపై భారీగా పరుగులు ఉంటే.. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లపై ఒత్తిడి లేకుండా ఉంటుంది" అని హర్భజన్ వెల్లడించాడు.

# అప్పుడు 'అడ్వాంటేజ్' రచ్చ.. ఇప్పుడిక భారత్ 'సెమీస్' ప్రత్యర్థి జర్నీపై చర్చ!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో లీగ్ స్టేజ్ ముగింపు దశకు చేరుకుంది. ఇవాళ భారత్ - న్యూజిలాండ్ జట్ల మధ్య చివరి గ్రూప్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే రెండు గ్రూప్‌ల నుంచి నాలుగు జట్లు సెమీస్‌కు చేరుకున్నాయి. భారత్, కివీస్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా సెమీస్‌లో తలపడతాయి. టీమ్‌ఇండియా ఆడే మ్యాచులన్నీ దుబాయ్‌లో నిర్వహిస్తుండటంపై ఇతర జట్ల మాజీలు, ప్రస్తుత క్రికెటర్లు తమ అక్కసును వెళ్లగక్కారు. టీమ్‌ఇండియాకు ప్రయోజనంగా మారిందనే వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు మరో అంశం సోషల్ మీడియాలో వివాదాస్పదమయ్యే అవకాశాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. అదేంటి? దానికి కారణమేంటో చూద్దాం..

### న్యూజిలాండ్‌తో మ్యాచ్.. భారత్‌కు ఎదురుందా?

గ్రూప్ %దీ%లో దక్షిణాఫ్రికా అగ్రస్థానం సాధించగా.. ఆసీస్ రెండో స్థానంతో సెమీస్‌కు చేరుకున్నాయి. మరోవైపు గ్రూప్ %ూ%లో భారత్, కివీస్ సెమీస్‌కు చేరుకున్నప్పటికీ తొలి స్థానం ఎవరనేది ఇవాళ్టి మ్యాచ్ (%×చీణ జం ధ్గీ%)తో తేలనుంది. దీంతో సెమీస్‌లో ఎవరికి ఎవరు ప్రత్యర్థి అనేది ఇవాళ్టి మ్యాచ్ ఫలితం వరకు తెలియదు. మంగళవారమే తొలి సెమీస్ జరగనుంది. ఆ మ్యాచ్ కూడా దుబాయ్ వేదికగానే జరగనుంది. ఈ క్రమంలో ఆసీస్, సఫారీ జట్లు తొలుత దుబాయ్‌కు వస్తాయని.. ఆ తర్వాత ఒక జట్టే తిరిగి లాహోర్‌కు చేరుకుంటుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. లాహోర్ వేదికగానే మార్చి 5న (బుధవారం) రెండో సెమీస్ జరగనుంది. ఒకవేళ రెండు టీమ్‌లూ సోమవారం వరకు ఆగితే మాత్రం.. దుబాయ్‌కు వెళ్లే జట్టు ప్రాక్టీస్ సెషన్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. అదే రెండింటిని ఆదివారంలోగా పంపిస్తే.. భారత్ ప్రత్యర్థి ఎవరో తెలిశాక సాధన చేసుకొనేందుకు అవకాశం ఉంది. ఇక రెండో టీమ్ లాహోర్‌కు వచ్చేస్తుంది. అప్పుడు ఒక రోజు సమయం కూడా ఉండటం వల్ల ప్రాక్టీస్‌కు ఇబ్బంది ఉండదనేది ఐసీసీ వర్గాల ఆలోచన. ఈ క్రమంలో శనివారమే ఆసీస్ జట్టు దుబాయ్‌కు చేరుకుందనే వార్తలూ వస్తున్నాయి. అయితే, అధికారికంగా ఐసీసీ నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఇంగ్లాండ్‌తో శనివారం మ్యాచ్ ఆడిన దక్షిణాఫ్రికా ఇవాళ దుబాయ్‌కు చేరుకొనే అవకాశం ఉందని కథనాలు వస్తున్నాయి.



### మరో వివాదంగా మారనుందా?

ఒకే చోట ఉంటూ.. ఒకే మైదానంలో ఆడుతూ ప్రయోజనం పొందుతోందని భారత్‌పై విమర్శలు చేస్తోన్న మాజీ క్రికెటర్లకు మరో అస్త్రం దొరికినట్లు అవుతుంది. ఇతర జట్లకు ప్రాక్టీస్ చేసేందుకూ సమయం ఇవ్వరా? అనే ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఐసీసీ రూపొందించిన షెడ్యూల్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో సెమీఫైనల్ మ్యాచ్‌లకు ఇంకాస్త సమయం ఇచ్చి ఉంటే బాగుండేదన్న అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. అప్పుడు ఇరు జట్లకూ ఇబ్బంది లేకుండా ఉండేదని.. షెడ్యూలింగ్‌పై ఆరోపణలు రాకుండా ఉంటాయనేది వారి సూచన.



# రకుల్.. లెగ్స్ అందాలతో మైండ్ బ్లాక్!

రకుల్ ప్రీత్ సింగ్.. పంజాబీ బ్యూటీ అయిన అమ్మడు.. ఒకప్పుడు టాలీవుడ్ లో ఓ రేంజ్ లో అలరించిందన్న విషయం తెలిసిందే. వరుస సినిమాలతో చక్రం తిప్పింది. స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. తన యాక్టింగ్ తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో వేరే లెవెల్ ఫ్యాన్స్ బేస్ ఆమె సొంతం. కాలేజ్ టైమ్ లోనే మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన రకుల్.. 2009లో కన్నడ మూవీ గిల్లితో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత కెరటం సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో మెప్పించింది. అనంతరం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది. అలా స్టార్ హీరోల సరసన నటించి ఆకట్టుకుందనే చెప్పాలి. అయితే తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కు మకాం మార్చేసింది రకుల్ ప్రీత్ సింగ్. అక్కడ కూడా వరుస అవకాశాలు అందుకుంటున్న ముద్దుగుమ్మ.. అనుకున్నంతగా హిట్లు మాత్రం అందుకోలేకపోతుందనే చెప్పాలి. అయినప్పటికీ అవకాశాలు మాత్రం బాగానే వస్తున్నాయి. నాన్ స్టాప్ గా సినిమాలో సందడి చేస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియాలో రకుల్ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. రకరకాల ఔట్ ఫిట్స్ తో ఫోటోలు దిగుతూ చేసే సందడి వేరే లెవెల్. ఆమె పిక్స్.. ఎప్పటికప్పుడు నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి. అందరినీ ఆకట్టుకుని ట్రెండింగ్ లో నిలుస్తుంటాయి. రీసెంట్ గా వన్ పీస్ షైనింగ్ డ్రెస్ లో వేసుకుని సందడి చేసింది రకుల్. ఫుల్ మోడ్రన్ గా ఆ డ్రెస్ లో అందాలు ఆరబోసింది. రకరకాల పోజులు ఇచ్చి మైండ్ బ్లాక్ చేసిందనే చెప్పాలి. మెయిన్ గా లగ్స్ అందాలతో ఫిదా చేసిన ముద్దుగుమ్మ.. లుక్ బ్యాక్ ఎట్ మీ అంటూ ఇచ్చిన క్రేజీ క్యాప్షన్ ఇప్పుడు వైరల్ గా మారింది. ప్రస్తుతం రకుల్ పిక్స్.. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఫోటోలు అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అట్రాక్ట్ అయిపోతున్నామని చెబుతున్నారు. ఎవర్ గ్రీన్ బ్యూటీ అని అంటున్నారు. గ్లామరస్ స్కిన్ తో ఫిదా చేసిందని పొగిడేస్తున్నారు.

# బారి వసూళ్లను రాబడుతున్న చావా

## చావా సినిమా సంచలన వసూళ్లు: 440 కోట్లు 10 రోజుల్లో



ఒకసారి సినిమా ఆడియన్స్‌లోకి వెళ్ళిన తర్వాత, దాన్ని ఆపడం ఎంతటి కష్టం, అంటే సినిమాకు ఉన్న పిచ్చి క్రేజ్ మరియు ప్రేక్షకుల ఆదరణ చాలా ముఖ్యమైన అంశాలు. సినిమా వసూళ్ల విషయం చూస్తే, యానిమల్, పుష్ప 2 వంటి భారీ సినిమాల వసూళ్లు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఇప్పుడు ఒక కొత్త సినిమా, చావా అనే చిత్రం కూడా బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ, ఇలాంటి రికార్డులను సృష్టిస్తోంది. ఈ సినిమా బాలీవుడ్ బాక్సాఫీస్‌ను మాత్రమే కాదు, తన వసూళ్లతో వణికిస్తుండటంతో, అది ఒక పెద్ద సంచలనం అయ్యింది. ఫిబ్రవరి 14న విడుదలైన చావా సినిమాకు విడుదలైన తొలి రోజు నుంచే పెద్ద స్థాయిలో ఆదరణ లభించింది. ఈ చిత్రం ప్రేక్షకుల మధ్య బ్రహ్మరథం పడింది. సినిమా విడుదలైన 10వ రోజున కూడా దాని వసూళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఇదే కాకుండా, రెండవ వీకెండ్‌లో 109 కోట్లు నెట్ వసూలు చేయడం ద్వారా, చావా సినీ పరిశ్రమలో తన స్థానాన్ని మరింత బలపరిచింది. ఇది తక్కువ కాలంలో సాధించిన అద్భుతమైన వసూళ్లను సూచిస్తుంది.

**సెకండ్ వీకెండ్ రికార్డులు: చావా మరియు పుష్ప 2**

ఈ చిత్రానికి ఫిబ్రవరి 23 ఆదివారం ఇండో-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ ఉన్నప్పటికీ, అది వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపించలేదు. చాలా మంది అనుకున్నట్లుగా, క్రికెట్ మ్యాచ్ వల్ల వసూళ్లు తగ్గవని భావించారు. కానీ, చావా 41 కోట్ల నెట్ వసూలు చేసి, ఆ రోజు కూడా డీల్ పూర్తిగా మార్చేసింది. ఈ చిత్రం ఇప్పటికే ఇండియాలో 370 కోట్లు మరియు ఓవర్సీస్‌లో 70 కోట్లు వసూళ్లు సాధించేసింది. దీంతో 10 రోజుల్లోనే మొత్తం 440 కోట్లు వసూలు చేసి, తన పసిడి యాత్ర కొనసాగిస్తోంది.

**చావా %ఎం% పుష్ప 2: సెకండ్ వీకెండ్‌లో రికార్డుల పోటీ**

చావా సినిమా సెకండ్ వీకెండ్ 100 కోట్ల మార్క్ దాటిన రెండు సినిమాల జాబితాలో పుష్ప 2 తో చేరిపోయింది. పుష్ప 2 ఈ జాబితాలో టాప్‌లో 128 కోట్లు నెట్ వసూళ్లతో ఉండగా, చావా 109 కోట్లతో రెండవ స్థానంలో నిలిచింది. ఇది సినిమా వసూళ్లకి ఇచ్చే అంతర్గత ప్రమాణాలను మరోసారి నిరూపించింది.

**మహారాష్ట్రలో చావా సినిమా రికార్డులు**

మహారాష్ట్రలో చావా సినిమా మిగతా సినిమాలకు ప్రత్యర్థి అవుతుంది. మహారాష్ట్రలోని థియేటర్లలో ఈ సినిమా అనూహ్యమైన స్థాయిలో కలెక్షన్లు సాధించింది. ప్రతీ చోటా ఈ సినిమా దెబ్బకు రికార్డులు చెదరిపోయాయి. సికిందర్ సినిమా మార్చి 28న విడుదల అయిన తర్వాత కూడా చావా కు పెద్ద సవాలు ఉండదు అనే అంచనా వినిపిస్తోంది.

**700 కోట్లు: చావా సినిమా లక్ష్యం**


ఈ చిత్రం ఇప్పటికే తన 10 రోజుల వసూళ్లతో 440 కోట్లు వసూలు చేసినా, 700 కోట్లు వసూలు చేసే దిశగా సాగిపోతున్నట్లు అంచనా వేయబడుతోంది. దాని పాకెట్ రకాలుగా వసూళ్ల బలాన్నీ తగ్గించుకోవడం లేదు. ఆస్ట్రేలియా, యూఎస్, %ఖఖ% వంటి ప్రదేశాలలో కూడా ఈ సినిమా మంచి ఆదరణ పొందింది.

**చావా: రెండవ వీకెండ్ రికార్డులు**

సెకండ్ వీకెండ్లో 109 కోట్లు నెట్ వసూళ్లు
10వ రోజున 41 కోట్లు నెట్ వసూళ్లు
పుష్ప 2 వేరు %-% 128 కోట్ల నెట్ వసూళ్లు
440 కోట్లు 10 రోజుల్లో %-% భారతదేశం 370 కోట్లు, ఓవర్సీస్ 70 కోట్లు
700 కోట్లు వసూలు చేసే లక్ష్యం

# ఓటీటీ విడుదలలు

ఓటీటీ రిలీజులు కూడా ఈ నెలలో బాగానే ఉన్నాయి. మొన్న సంక్రాంతికి వచ్చిన చిత్రాలు వరుసగా ప్రముఖ ఓటీటీల్లో విడుదలవుతున్నాయి. 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం మార్చి 1న, జీ5లో రాబోతోంది. విశ్వక్ సేన్ నటించిన 'లైలా' అమెజాన్‌లో స్ట్రీమింగ్‌కి సిద్ధంగా ఉంది. నాగచైతన్య, సాయిపల్లవి నటించిన 'తండేల్' కూడా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కి సిద్ధమైంది. అలాగే అనువాద చిత్రాలుగా మలయాళం సినిమాలు కూడా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు సిద్ధం చేసుకున్నాయి. అనస్వారా రాజన్, మనోజ్ కె, సిద్ధిఖి తదితరులు నటించిన 'రేఖాచిత్రమ్' మార్చి 7న సోనీలైవ్‌లో టెలికాస్ట్ అవుతోంది. మార్చి 20న కుంచకో బాబన్ నటించిన 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' చిత్రం తమిళ్, తెలుగులో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది. అజిత్, ప్రియమణి నటించిన 'విడాముర్చి' నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 3 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.





# చీర కట్టిన సుందరి నడుము అందం..!

హీరోయిన్స్‌లో మల్టీ ట్యాలెంటెడ్ ముద్దుగుమ్మలు కొద్ది మంది మాత్రమే ఉంటారు. అలాంటి మల్టీ ట్యాలెంటెడ్ హీరోయిన్స్‌లో ఆండ్రియా జెరెమియా ఒకరు అనడంలో సందేహం లేదు. హరిష్ జయరాస్ సంగీతం అందించిన అన్నియన్ సినిమాలో కన్నుమ్ కన్నుమ్ నోకియా పాటతో ఆండ్రియా సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి పాటతోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు ఆ తర్వాత ఎన్నో పాటలు పాడి అలరించింది. స్టేజ్ షోల్లోనూ తెగ సందడి చేసింది. ఒక మ్యూజిక్ డైరెక్టర్‌తో ప్రేమలో ఉందనే వార్తలు వచ్చాయి. ఆ తర్వాత బ్రేకప్ అంటూ ప్రచారం జరిగింది. కెరీర్ ఆరంభం నుంచి ఈ అమ్మడు సినిమాలతోనే కాకుండా ఏదో ఒక విధంగా వార్తల్లో ఉంటూనే ఉంది. ఆండ్రియా తమిళనాడులోని ఆంగ్లో ఇండియన్ ఫ్యామిలీలో జన్మించింది. తండ్రి మద్రాస్ హైకోర్ట్‌లో న్యాయవాదిగా చేస్తూ ఉండేవారు. చెన్నైలోని సెయింట్ జోసెఫ్స్ సెకండరీ స్కూల్లో, ఉమెన్స్ క్రిస్టియన్ కాలేజ్‌లో చదువు కొనసాగించింది. ఆండ్రియా 8 ఏళ్ల వయసులోనే పియానో వాయించడం నేర్చుకుంది. 10 ఏళ్ల వయసులో యంగ్ స్టార్స్ అనే ఈవెంట్ బృందంలో భాగం అయింది. అందులో ఆండ్రియా పాటలు పాడుతూ ఉండేది. అలా థియేటర్ ఆర్టిస్ట్‌గా పలు నాటకాల్లోనూ కనిపించింది. కాలేజ్ రోజుల నుంచే ఆమెకు నటనపై సింగింగ్ పై ఆసక్తి పెరగడంతో ఇండస్ట్రీ వైపు అడుగులు వేసింది. తెలుగు సినిమాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. కానీ ఈమె నటించిన తమిళ సినిమాలు డబ్ అయ్యి తెలుగులో మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో తెలుగులోనూ మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొత్తానికి ఆండ్రియా హీరోయిన్‌గా బిజీ బిజీగా ఉంది. సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ఆరబోత పోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన చీర కట్టు ఫోటోను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఈసారి నడుము అందం చూపిస్తూ ఆండ్రియా ఇచ్చిన ఫోటో ఫోజ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. చీర కట్టులో ముద్దుగుమ్మ ఆండ్రియా చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ కామెంట్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సాధారణంగా ఆండ్రియా ఎక్కువగా మోడ్రన్ డ్రెస్‌ల్లో కనిపిస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె ఎక్కువగా మోడ్రన్ డ్రెస్‌ల్లో ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ వచ్చింది. కానీ ఇప్పుడు చీర కట్టులో కనిపించి సర్ ప్రైజ్ చేసింది. చీర కట్టులో నడుము అందం చూపిస్తున్న ఆండ్రియా సరికొత్తగా కనిపిస్తుందని నెటిజన్స్ అంటున్నారు. ఇక ఈ అమ్మడు ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. తమిళ్‌లో నాలుగు సినిమాలు చేస్తుంది. ఆ నాలుగు సినిమాలతో పాటు మరో రెండు మూడు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కనీసం మూడు నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ఆండ్రియా రెడీ అవుతోంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339